## అధ్యాయము 49

# యాకోబు దీవెనలు మరియు అతని మరణము

పితరులు ఇచ్చే దీవెనలు ప్రవచన స్వభావం కలిగినవై, రాబోయే వాటిని గురించి దైవ బయల్పాటును కలిగియుంటాయి. ఈ జీవితం ముగించే ముందు యాకోబు తన మనుమళ్లను దీవించినప్పుడు, మంచి మరియు చెడు విషయములను గురించి చెప్పాడు.

## తన కుమారులకు యాకోబు మరణ పడక దీవెనలు (49:1-27)

### వినుటకు సమావేశపరచుట (49:1, 2)

**1యాకోబు తన కుమారులను పిలిపించి యిట్లనెను- మీరుకూడి రండి, అంత్య దినములలో మీకు సంభవింపబోవు సంగతులను మీకు తెలియచేసెదను.**
**2యాకోబు కుమారులారా, కూడివచ్చి ఆలకించుడి**
**మీ తండ్రియైన ఇశ్రాయేలు మాట వినుడి.**

**వచనము 1.** తన మరణ పడక నుండి, చివరిగా **యాకోబు తన కుమారులను పిలిపించెను.** అతడు చివరిగా ప్రతివానికి దీవెనలు ఇవ్వాలనుకున్నాడు. అతడు అప్పటికే ఫరోను (47:7, 10), యోసేపును (48:15), మరియు ఎఫ్రాయిమును మరియు మనష్షేను దీవించెను. మిగిలియున్నదేంటంటే అతని కుమారులను దీవించడం (49:3-27). **అంత్య దినములలో** సంభవింపబోవు సంగతులను గూర్చి వారికి చెప్పుటకు **మీరుకూడి రండి అని** వారిని ఆజ్ఞాపించెను. హెబ్రీ శైలి בְּאַחֲרִית הַיָּמִים (*b^e'ach^arith hayyamim*) అక్షరార్థంగా సంఖ్యాకాండము 24:14 వలె "అంత్యదినాలలో" లేదా "రాబోయే దినాలలో" అని అర్థం. అయితే, KJV అనేది పైన పదబంధాలు అందించే విధంగా "అంత్య దినాలలో" లేదా "తరువాత దినాలలో" అని చెప్తుంది. ఈ పదజాలం అనేక మంది బైబిల్ విద్యార్థులకు క్రీస్తు రెండవ రాకడ

సంఘటనల గురించి ఈ భాగం తెలియజేస్తుందనే ఆలోచన ఇస్తుంది, కానీ అది తీవ్రమైనటువంటి వేదాంత తప్పు. హెబ్రీ శైలి కేవలం భవిష్యత్తులో యాకోబు సంతతి వారు కనాను దేశంలో నివసించే అనిశ్చితమైన సమయం గూర్చి మాట్లాడుతుంది. "ప్రజలను" (అన్యులు; 49:8-10) పాలించడానికి యూదా వంశస్థుడైన దావీదు రాజుకు "రాజదండము" ఉంది. సంఖ్యాకాండము 24:14-19లో "నక్షత్రం" భాగం కుడా దావీదు "రాజదండము" గురించి మాట్లాడుతూ, మోయాబీయులను అణచివేసి మరియు ఎదోమీయులను ఓడించినటువంటి అతని పరాక్రమును విశదపరుస్తుంది. ఈ కారణముచే, హెబ్రీ శైలిని "రాబోయే దినాలు" అని అనువదించడం మంచిది (NIV; NRSV; NEB చూడండి).

**వచనము 2. తన కుమారులు, కూడివచ్చి తనను ఆలకించుడని యాకోబు** చెప్పినప్పుడు, అతడు వారిని తన మరణ పడక దీవెనలను ఇవ్వాలనుకున్నాడు. పశ్చిమ ఆసియాలో ఆలాటి మాటలు అతి ప్రాముఖ్యమైనవి. ఈ దిన ఆదికాండము పాఠకులు తరచు సందేహంతో ఉన్నారు ఎందుకంటె వచనము 28లో ఎవరి "దీవెన" చెప్పిన వారు "దీవించబడెను" అని చెప్పినప్పటికీ వారి తండ్రి చెప్పిన విధంగా దీవింపబడకుండా యాకోబు కుమారులు శపించబడెను. "దీవెన" (בָּרַךְ, *barak*) అనేది ఒక కీలకమైన పదము అది రెండువైపులా తీవ్రతను కలిగి యుంటుంది: అద్భుతమైన ఆశీర్వాదాలు లేదా తీవ్రమైన శాపాలు. అందుచేత, **మీ తండ్రియైన ఇశ్రాయేలు మాట వినుడి** అని యాకోబు వారిని ఆజ్ఞాపించెను. పితరుని యొక్క చివరి మాటలు అతని కుమారులకును మరియు వారి భావితరాలకును సంబంధించినవి మరియు ప్రాముఖ్యమైనవి. భవిష్యత్తులో వేల సంవత్సరాలలో చివరి సమయంలో జరిగే సంఘటనల గురించి అతడు ఒకవేళ ప్రవచించినట్లయితే, తన తక్షణ సంతానం కొరకు అతని మాటలు ఎటువంటి అర్థాన్ని ఇచ్చేవి కావు. విరుద్ధంగా, యాకోబు యొక్క చివరి దీవెనలు అతని కుమారులకు గొప్ప ప్రాముఖ్యంగా ఉన్నవి ఎందుకంటె ప్రతి వ్యక్తి యొక్క అభిప్రాయం పై మరియు ప్రవర్తనపై ఆధారపడి వారిలో కొంతమందికి అవి చెడ్డ వార్తగా (శాపాలు) మరియు ఇంకొంతమందికి శుభవార్తగా (సానుకూల దీవెనలు) ఉన్నాయి. ఈ "దీవెనలలో" కొన్ని ప్రస్తుత తరానికి ప్రధానంగా ఉన్నాయి, మిగతావి అబ్రాహాముకు దేవుడు చేసిన వాగ్దానం ప్రకారం ఐగుప్తు విడచి వాగ్దాన భూమిలో నివసించేవారికి అనగ ప్రస్తుత మరియు భవిష్యత్ తరాలకు వర్తిస్తుంది (15:13-21).

## లేయా కుమారులు (49:3-15)

> **3రూబేను, నీవు నా పెద్ద కుమారుడవు**
> **నా శక్తియు నా బలముయొక్క ప్రథమఫలమును**
> **ఔన్నత్యాతిశయమును బలాతిశయమును నీవే.**
> **4నీళ్లవలె చంచలుడవై నీవు అతిశయము పొందవు**

నీ తండ్రి మంచముమీద కెక్కితివి
దానిని అపవిత్రము చేసితివి
అతడు నా మంచముమీది కెక్కెను.
5షిమ్యోను లేవి అనువారు సహోదరులు
వారి ఖడ్గములు బలాత్కారపు ఆయుధములు.
6నా ప్రాణమా, వారి ఆలోచనలో చేరవద్దు
నా ఘనమా, వారి సంఘముతో కలిసికొనవద్దు
వారు, కోపమువచ్చి మనుష్యులను చంపిరి
తమ స్వేఛ్ఛచేత ఎద్దుల గుదికాలి నరములను తెగగొట్టిరి.
7వారి కోపము వేండ్రమైనది
వారి ఉగ్రతయు కఠినమైనది
అవి శపింపబడును
యాకోబులో వారిని విభజించెదను
ఇశ్రాయేలులో వారిని చెదరగొట్టెదను.
8యూదా, నీ సహోదరులు నిన్ను స్తుతించెదరు
నీ చెయ్యి నీ శత్రువుల మెడమీద ఉండును
నీ తండ్రి కుమారులు నీ యెదుట సాగిలపడుదురు.
9యూదా కొదమ సింహము
నా కుమారుడా, నీవు పట్టినదాని తిని వచ్చితిని
సింహమువలెను గర్జించు ఆడు సింహమువలెను
అతడు కాళ్లు ముడుచుకొని పండుకొనెను
అతని లేపువాడెవడు?
10షిలోహు వచ్చువరకు
యూదా యొద్దనుండి దండము తొలగదు
అతని కాళ్ల మధ్యనుండి రాజదండము తొలగదు
ప్రజలు అతనికి విధేయులై యుందురు.
11ద్రాక్షావల్లికి తన గాడిదను
ఉత్తమ ద్రాక్షావల్లికి తన గాడిదపిల్లలను కట్టి
ద్రాక్షారసములోతన బట్టలను
ద్రాక్షల రక్తములో తన వస్త్రమును ఉదుకును.
12అతని కన్నులు ద్రాక్షారసముచేత ఎర్రగాను
అతని పళ్లు పాలచేత తెల్లగాను ఉండును.
13జెబూలూను సముద్రపు రేవున నివసించును
అతడు ఓడలకు రేవుగా ఉండును
అతని పొలిమేర సీదోనువరకు నుండును.
14ఇశ్శాఖారు రెండు దొడ్ల మధ్యను

**పండుకొనియున్న బలమైన గార్దభము.**
**[15]అతడు విశ్రాంతి మంచిదగుటయు**
**ఆ భూమి రమ్యమైనదగుటయు చూచెను గనుక**
**అతడు మోయుటకు భుజము వంచుకొని**
**వెట్టిచేయు దాసుడగును.**

*రూబేను (49:3, 4)*

**వచనములు 3, 4.** ఆ మొదటి ఆశీర్వాదము నిజానికి ఒక శాపము, 9:25లో నోవహు పలికిన రీతిగా నుండెను. మరియొకసారి, పాపము వారి విశేష స్థానాన్ని (కయీను, ఇష్మాయేలు, ఏశావు, మరియు ఏరు వలె) పోగొట్టుకొనేలా చేసెను. **రూబేను తన పెద్ద కుమారునిగా** అతనికి చెందవలసిన గౌరవము మరియు ప్రతిష్ఠ మీద యాకోబు దృష్టియుంచుట ప్రారంభించెను, ఎందుకనగా అతడు తన తండ్రికి గొప్ప సంతోషమును తెచ్చెను. అతడిలో, ఆ మూలపురుషుడు తన **ఘనత**ను మరియు **బలప్రారంభమును** [తన పునరుత్పత్తి] ఉంచెను (ద్వితీ. 21:17; కీర్తనలు 78:51 చూడుము). అందువలన, అతడు **ప్రముఖుడు**, గొప్ప **ఘనత**ను మరియు ఉన్నత **శక్తి**ని సామర్థ్యముగా కలిగి వుండి, తన తండ్రి ఆస్తిలో రెండింతలు కలిగి ఉండును.

అయితే, రూబేను యొక్క గుణము క్రమశిక్షణ మరియు **నీరు వలె నియంత్రణ లేకుండా** ఉండెను. అందువలన, తన **ప్రాముఖ్యత**ను **తన తండ్రి యొక్క మంచము పైకి** వెళ్లి మరియు యాకోబు యొక్క ఉపపత్నియైన బిల్హాతో శయనించుట వలన పోగొట్టుకొనెను (35:22). ఆ అవమానకరమైన మార్గములో, తన తండ్రి పడకను రక్త సంబంధులతో శయనించుట ద్వారా అపవిత్రం చేయడం వలన తన గౌరవ ప్రదమైన స్థానానికి రూబేను నిందవచ్చేలా చేసెను. ఇటువంటి క్రియ చేయుట వలన, తన జన్మ-స్వాతంత్ర్యమును మరియు కుటుంబములో నాయకత్వ స్థానాన్ని కోల్పోయెను (1 దిన. 5:1, 2) మరియు యాకోబుచే నిందించబడెను. ఇశ్రాయేలీయులు ఆ వాగ్దాన దేశములో నివసించుటకు సిద్ధపడినప్పుడు, రూబేను యొక్క వారసులకు యోర్దాను నది యొక్క తూర్పు ప్రాంతములో భాగము ఇవ్వబడెను (యెహోషువ 13:15-23). వారు “ఇశ్రాయేలు తెగలో . . . తక్కువ స్థాయికి క్షీణించి తద్వారా వచ్చే పరిణామాలకు బాధ అనుభవించుటకు నిర్దేశించబడెను.”[1]

*షిమ్యోను మరియు లేవి (49:5-7)*

**వచనము 5. షిమ్యోను మరియు లేవి** సహోదరులు, అని చెప్పుట, యాకోబు వారి రక్తసంబంధమైన సహోదరుల సంబంధము గూర్చి కాదు కాని, వారు మిత్రులుగా మరియు జట్టుగా **వారి కత్తులను హింసకు** ఒకే కారణము కోసము వాడి; షెకెము యొక్క పురుషులందరినీ చంపిన ఆ భయానక నేరము గూర్చి వివరించెను

(34:25-30).

**వచనము 6.** వారి హత్యాకాండ యాకోబు యొక్క ఆత్మకు (נֶפֶשׁ, *nepesh*, "జీవితము"/"ప్రాణి"[2]) గొప్ప వేదన కలిగించడం వలన అతడు తన ప్రాణమును వారి ఆలోచనలో చేరకుండా మరియు తన ఘనము (כָּבוֹד, *kabod*, "జీవితము" లేక "అంతరంగ వ్యక్తి"[3]) వారి సంఘముతో కలిసికొనకుండా ఉండవలెనని కోరుచున్నాడు. ఈ ఇద్దరు కుమారులు చేసిన ద్రోహము యాకోబు యొక్క గ్రహింపునకు మించి వుంది: ఒక పురుషుడు దీనాను, వారి సహోదరిని చెరపడం వలన, **వారు కోపము వచ్చి షెకెము యొక్క** పురుషులనందరిని **చంపిరి** (34:2, 25-31). యాకోబు వారికి ఏమి చేయనొల్లక వారి స్వభావమును తిప్పికొట్టెను.

షిమ్యోను మరియు లేవి కోపము షెకెములో నున్న వారిని చంపుట వల్ల ఆరలేదు; వారి **స్వచిత్తములో** మరియు ఆపేశములో షెకెము ప్రజలకు చెందిన **ఎద్దుల**ను గుదికాలి నరములను తెగ గొట్టెను. ఇది తరచుగా యుద్ధములో గెలుపొందిన వారు శత్రువుల గుర్రములను ఈ విధముగా చేసి అవి వారిరథములను లాగకుండా చేయును. అయితే, షెకెము వారు వారి శత్రువులు కాదు; వారు యాకోబు కుటుంబములో శాంతియుత సహకారాన్ని కలిగి ఉండడానికి నిబంధన చేసుకొనెను (34:6-24). అందువలన, ఈ సామూహిక హత్యలకు తోడుగా, ఆ సహోదరులు అన్యాయంగా క్రూరంగా వారి బలాన్ని మరియు వారి ఎద్దులు పనికిరాకుండా చేయుటలో నిమగ్నమైరి.

**వచనము 7.** యాకోబు ఈ కుమారులను వారి తీవ్రమైన **కోపము**ను బట్టి, మరియు వారి **ఆగ్రహము క్రూరం**గా ఉండుట వలన **శపించెను.** దేవుని యొక్క నోటి బూరగా (ప్రవక్త[4]), ఈ తీర్పును పలికెను: **యాకోబులో వారిని విభజించెదను, ఇశ్రాయేలులో వారిని చెదరగొట్టెదను.** ఈ ప్రవచనము వందల సంవత్సరాల భవిష్యత్తును, ఇశ్రాయేలీయులు కనాను దేశమునందు నివసించు నప్పుడు సూచించెను. షిమ్యోనుకు కేటాయించిన భూమి యూదాకు చెందిన భూమి సరిహద్దులలో నుండెను (యెహో. 19:1-9). షిమ్యోను యొక్క తరము వారు మోషే యొక్క ఆశీర్వాదములో చెప్పబడనందున (ద్వితీ. 33) మరియు వారి వంశము తర్వాతి పాత నిబంధనలో అరుదుగా పరిగణింపబడి, వేరుగా గుర్తింపును కోల్పోయి యూదా వంశములో ఇంకిపోయెను. ఆ లేవియులు యాజక వంశాముగా మారెను; వారు ఆ తెగలలో చెల్లాచెదరైన నలభై-ఎనిమిది పట్టణములను పొందుకొనిరి (యెహో. 21:1-42), కాని మిగతా ఇశ్రాయేలీయుల వలె వారికి భూమి మంజూరు చేయబడలేదు (యెహో. 13:14, 32, 33).

*యూదా (49:8-12)*

**వచనము 8. యూదా** లేయాకు నాలుగవ కుమారుడు మరియు యాకోబు యొక్క నాలుగవ కుమారుడు. అతడు పుట్టినప్పుడు, అతని తల్లి ఇలా చెప్పి, "నేను యెహోవాను స్తుతించెదను" అనుకొని యూదా అని పేరు పెట్టెను (29:35).[5]

యూదా ప్రారంభ జీవితములో, అతడు యోసేపును ద్వేషించి మరియు తన సహోదరులకు అతడిని బానిసత్వంలోనికి అమ్మి కొంత సొమ్ముచేయాలని అనుకున్న యాకోబు కుమారులలో ఒకడు (37:26-28). అతనికి తన కోడలైన తామారుతో, ఆమె ఒక ఆ సమయంలో ఒక వేశ్య అని తలంచి తనతో లైంగిక సంబంధము కలిగియుండెను (38:12-26). అయితే, యూదా తన తండ్రి దృష్టి నుండి మరియు తన సహదరుల నుండి బెన్యామీను తన తండ్రి యొద్దకు కనానుకు తిరిగి వెళ్లే స్వతంత్రత కోసం తన జీవితాన్ని ఐగుప్తులో బానిసగా ఉండుటకు సమర్పించుట ద్వారా విడిపింపబడెను. యూదాకు యాకోబు యోసేపును పోగొట్టుకోవడము నుండి ఎన్నటికీ కోలుకోలేడని తెలుసు; అతడు బెన్యామీనును కూడా పోగొట్టుకుంటే, అతడు ఖచ్చితముగా గుండె పగిలి చనిపోవును (44:18-34). ఈ సంజ్ఞల ఆధారంగా, యాకోబు యూదా ఈ విధమైన వ్యక్తిగా పరిణితి చెంది కుటుంబ నాయకుడిగా మరియు తన వంశమునకు క్రమమైన నాయకత్వమునకు ఉదాహరణగా ఉండగలనని తెలుసుకొనెను. అందువలన, యూదా యొక్క సంతతి చాలా ప్రాముఖ్యమైన వంశముగా మరియు వాగ్దాన దేశములో అతి పెద్దగా మారెను.

మొదటి ముగ్గురు కుమారులను ఉపమార్గములో నుంచి, ఆ ముసలి తండ్రి జన్మ హక్కు యొక్క అధికార భాగమును తన నాలుగవ కుమారుడు, యూదా కిచ్చెను. అతడు తన సహోదరులకు మరియు వారి వంశమునకు నాయకుడగును. యూదా యొక్క ఈ నియామకం తన సహోదరులచే ఆమోదింపబడవలెను, ఎవరైతే అతనిని తన **చెయ్యి** అతని **శత్రువుల మెడపై** (עֹרֶף, *ʿōrep*[6]) నుండునని **స్తుతింతురు**. బైబిల్ సంఘటనలలో ఈ పాత్రను యూదా ఎక్కడా వ్యక్తిగతముగా పరిపూర్ణము చేయలేదు, కాని ఆ ఆశీర్వాదము యూదా అనంతరము, దూర భావితరాలకు చేరెను. యూదా యొక్క తరము వారు వారి శత్రువులను ఓడించి, పారిపోయిన వారిని పట్టుకొని, వెనుకనుండి[7] వారిని తరిమి పట్టుకొని, మరియు చావు దెబ్బ కొట్టే సమయము వచ్చెను. తర్వాతి బైబిలు ప్రకరణలు కనాను పొందుటలో (న్యాయాధి. 1:1-21) మరియు దావీదు తన శత్రువులపై సాధించిన అనేక విజయాలలో నిర్ణయాత్మక పాత్ర పోషించెను.[8] మిగిలిన వంశమంతా దావీదును రాజుగా అంగీకరించగా [యూదా వంశీయుడు], యాకోబు యొక్క కుమారులు (తరము) వారు చేయవలసినది వారు అలంకారముగా చేసెను: వారు తమ గొప్ప యూదా వారసుడైన దావీదుకు **నమస్కరించెను** (2 సమూ. 5:1-5 చూడుము).

**వచనము 9.** ఈ సమయంలో, వ్యాఖ్యాత యొక్క వివరణ యూదా యొక్క భవిష్యత్తు క్రియలనుండి మరియు **సింహము**నకు ప్రతీకగా అతని సహోదరుల స్పందనపైకి మార్చబడెను. సింహము చాలా క్రూరమైన జంతువులలో ఒకటి. హెబ్రీలో సింహమును వివరించుటకు వివిధ రకములైన పదములు వాడబడెను, మరియు యూదా యొక్క పెరుగుదల మరియు అభివృద్ధి క్రొత్తగా జన్మించిన సింహపు పిల్లతో పోల్చబడెను. మొదట ఆ సింహపు పిల్ల చిన్నది మరియు

బలహీనము; అయితే, కాల క్రమేణా, అది పూర్తిగా పెరిగిన మగ సింహముగా అది కలిసికొని మరియు తన స్వంత జనమైన (కుటుంబము) సింహములకు రాజుగా అభివృద్ధి చెందును.

ఏదో ప్రమాదవశాత్తు సింహమును తరచుగా జంతువుల యొక్క రాజుగా ఆలోచన చేయము గాని, పురాతన ప్రపంచములో నాయకత్వానికి అది ఒక గుర్తుగా మారెను. మోషే ఆశీర్వాదములో, గాదు మరియు దాను వంశములు సింహములుగా చిత్రీకరించబడెను (ద్వితీ. 33:20-22). సొలొమోను వంటి రాజులు మరియు అతడి వారసులు యెరూషలేములో సింహాసనమునకు ఇరువైపులా నడిపిస్తూ మరియు నిలిచి ఉండే సింహముల ప్రతిమలు కలిగి ఉండెను (1 రాజులు 10:18-20). తర్వాతి యూదియా చరిత్రలో, ప్రవక్తలు కొంతమంది దేవుని ప్రజలైన రాజులను సింహములుగా సూచించెను (యెహెజ్కేలు 19:1-9; జెఫన్యా 3:3). అయితే, సింహమును గుర్తుగా వాడటము అబ్రాహాము వ్యక్తిగత వారసులకు సంబంధించి ఈ మరణ పడక ఆశీర్వాదము యూదా మరియు అతని భావితరాలకు, ఏదైతే స్పష్టంగా దావీదుకు సూచించబడెనో అది ముందుగా చెప్పబడెను.

మొదట, **యూదా** (ఆ పురుషుడు) **సింహము యొక్క చిన్న పిల్లగా** (సింహపు పిల్ల) వర్ణించబడి అది ఒక యవ్వన సింహముగా (అభివృద్ధి చెందుతున్న యూదా వంశము) మరియు **తన ఆహారము** వేటాడి (వాగ్దాన దేశ దక్షిణ ప్రాంత కనానీయులు) క్రూరతతో, కనాను ఆక్రమించుకొనే విధానములో భాగము. అప్పుడు, ఒక శక్తివంతమైన మరియు పరిణితి చెందిన సింహముగా (దావీదు నాయకత్వంలో, యూదా వంశము), అతడు తన గుహకు తిరిగి వెళ్లి, **ఒక సింహము వలె పడుకొనును.** అక్కడ, తన తదుపరి ఆహారము కోసం వేచియుండును, కాని ఎవరు **దానిని పైకి లేపి** మరియు సవాలు చేయుటకు **ధైర్యము చేయరు.**[9] ఈ ఊహా చిత్రమును పరిపూర్ణం చేస్తూ, దావీదు హెబ్రోనులో సహనముతో వేచియుండి, ఉత్తర వంశాలు వారి మీద కూడా పరిపాలన చెయ్యమన్నంత వరకు, యూదాపై 7½ సంవత్సరములు రాజుగా పరిపాలించెను (2 సమూ. 5:1-5). ఈ విధముగా, దావీదు ఇశ్రాయేలు పన్నెండు వంశములన్నిటిపై పరిపాలించిన రాజుగా ఆయెను (యాకోబు యొక్క సంతతివారు).

**వచనము 10.** ఇక్కడ, యాకోబు యొక్క ప్రవచనము దాని పైస్థాయికి చేరెను. అతడు యూదా యొక్క రాజ వారసుని వివరిస్తూ, రచయిత **యూదా యొద్ద నుండి తొలగని దండము** గూర్చి ప్రస్తావించెను. అతని **కాళ్ల మధ్య నుండి రాజ దండము** తొలగదు. ఇవి తూర్పు సమీపంలో అనేక పురాతన ఉపశమనాలను ఉదాహరిస్తూ రాజ్యాధికార గుర్తులుగా స్పష్టం చేయబడెను.[10] వారు దావీదు రాజ వంశమునకు (సంఖ్యా. 24:17-19; కీర్తనలు 45:1, 6, 7 చూడుము), ఎవరైతే ఇశ్రాయేలీయులను (యాకోబు యొక్క సంతతివారు) వారి శ్రేష్టమైన సంవత్సరాలలో పరిపాలించిన వారిని అనుమానం లేకుండా సూచిస్తుంది (2 సమూ. 7:8-16; కీర్తనలు 2:7-9; 89:3, 4 చూడుము). వచనము 10 యొక్క తర్వాతి భాగము వ్యాఖ్యాతలకు

క్లిష్టమైనది. **షిలోహు** యొక్క తర్జుమా మరియు అర్థము మారవచ్చు (*తదుపరి అధ్యయనము కొరకు: "షిలోహు" యొక్క అర్థము* పేజీ 156-58 చూడుము). అయితే, ఆ ఆలోచన ఏంటంటే యూదా వంశపు రాజులు **విధేయులైన ప్రజలను** ఆజ్ఞాపింతురు.

**వచనములు 11, 12.** యూదా రాజరిక వారసుడు, దావీదు, శాంతిని మరియు గొప్ప ఐశ్వర్యమును అనుభవించుటను, ప్రతీకాత్మకంగా **ద్రాక్షావల్లికి తన గాడిదను, ఉత్తమ ద్రాక్షావల్లికి తన గాడిదపిల్లను** కట్టి అని వివరించెను. న్యాయాధిపతుల యొక్క పిల్లలకు (న్యాయాధి. 10:3, 4; 12:14) మరియు మొదటి ఇశ్రాయేలు రాజుల సంతతికి గాడిద సాధారణ యాత్రా వాహనముగా ఉండేది (2 సమూ. 16:2; 19:24-26).[11] ఎప్పుడైతే ఒక రాజు తన గాడిదపై పట్టణములోనికి ప్రవేశించునో, అది శాంతికి మరియు సంపదకు గుర్తు (జెకర్యా 9:9; మత్తయి. 21:1-5). అయితే, ఒక మూర్ఖుడు మాత్రమే ఒక గాడిదకు ద్రాక్షావల్లితో పగ్గము కట్టును; ఆ జంతువు ఆ ద్రాక్షలను మాత్రమే కాకుండా, మొత్తం ద్రాక్షావల్లిని కాజేయును. సమృద్ధి యొక్క ఈ చిత్రము, అప్పుడు, గాడిద యొక్క సంతతి కుడా ఆ గొప్ప సుఖమును అనుభవించునని స్పష్టం చేయును.

యాకోబు యొక్క ఆశీర్వాదము అతిశయోక్తిగా ముందుకు సాగెను, మరియు యూదా యొక్క ప్రత్యేక వారసుడు **తన బట్టలను ద్రాక్షారసములో** ఉతుకునంత ధనవంతుడని అతడు చిత్రీకరించెను. అతడు ఔదార్యమైన పంటను మరియు మితిమీరిన ఉత్పత్తి కలిగిన ద్రాక్షారసమును అనుభవించి **తన వస్త్రములను ద్రాక్షల రక్తములో** ఉదుకును. అతడి ద్రాక్షల పంట మరియు వాటి నుండి ఉత్పత్తి చేయబడిన ద్రాక్షారసము యెంత విస్తారముగా వుండునంటే అతని **కన్నులు ద్రాక్షారసము వలన ఎఱ్ఱగా** [חַכְלִילִי, *chaklili*] నుండెను. ఇది అతని కళ్లు "సెత్తుటితో నిండిన," లేక "ఎఱ్ఱని"[12] అని అర్థము మరియు అతని కనుదృష్టి విపరీతముగా ద్రాక్షారసము[13] త్రాగుట వలన అస్పష్టమాయెను. ఇదే విధమైన ఆలోచనను NIV కలిగియుండెను; కాని ఇది "ద్రాక్షారసము కంటే ముదురు" అనే హెబ్రీ వ్యక్తీకరణను అన్వయిస్తుంది. ఇది ముదురు ఎఱ్ఱ ద్రాక్షారసమును తాగడం తన కళ్లను ద్రాక్ష రసము కంటే ముదురు "ఎరుపు"గా (KJV; RSV) మార్చునని సలహానిచ్చును. చివరి అతిశయోక్తి గల దావా తన సమృద్ధియైన ఐశ్వర్యమును బట్టి **అతని పళ్లు పాలచేత తెల్లగాను** ఉండును. ఎందుకంటే పాలు సాధారణముగా పళ్లు తెల్లబడటానికి కాదు కాని, ఒక ఉన్నత వ్యక్తీకరణ కోసం అలా చెప్పి ఉండవచ్చు, "అతని ఎర్రనైన పెదవులకు అతని పళ్లు పాల కంటే తెల్లగా నుండెను."[14]

### *జెబూలూను (49:13)*

**వచనము 13.** కొన్ని కారణముల వలన, యాకోబు పుట్టుక క్రమమును ఇక్కడ తారుమారు చేసెను; అతడు ఇశ్శాఖారు, లేయ యొక్క ఐదవ కుమారుని (49:14, 15), దాటవేసి ఆమె ఆరవ కుమారుడు, **జెబూలూను**కు ఆశీర్వాదము నిచ్చెను.

అతడు యాకోబు యొక్క పదవ కుమారుడు (30:17-20). ఆశ్చర్యంగా, ఇక్కడ అలాగే మోషే ఆశీర్వాదములోను (ద్వితీ. 33:18), రెండింటిలోను జెబూలూను తన సహోదరుడైన ఇశ్శాఖారు కంటే ముందుగా జెబూలూనుకు ప్రాముఖ్యత ఇవ్వబడెను. ఇది తర్వాత నిర్ధారించబడెను, ఎప్పుడైతే యెహోషువ "దేవుడైన యెహోవా సన్నిధిని" (యెహో. 18:6) దేశములను కేటాయించుటకు చీట్లు వేసిరో ఇశ్శాఖారుపై జెబూలూనుకు ప్రాధాన్యత ఇవ్వబడెను (యెహో. 19:10-23). ఈ రెండింటిలోను జెబూలూను యొక్క వంశము చాలా ఐశ్వర్యము కలిగి శక్తివంతముగా నుండెను.

యాకోబు ఆశీర్వాదము జెబూలూను సముద్రపు రేవున నివసించును మరియు అతడు ఓడలకు రేవుగా ఉండును, అని చెప్పుచుండగా, ఆ వంశమునకు కేటాయించిన దేశము మధ్యధరా సముద్రమును చేరలేదు (యెహో. 19:10-16). బదులుగా, ఆషేరు వంశీయులు వారి దేశమును జెబూలూనుకు పశ్చిమంగా సముద్ర తీరమున పొందెను (యెహో. 19:24-31). హెబ్రీ విభక్తి לְ ($l^e$) వివిధ అర్థములను కలిగి ఉండెను, అందువలన యాకోబు ప్రవచనము జెబూలూనును సముద్ర తీరము "యొద్ద," "సమీపము" (NIV), లేక "దగ్గర"[15] ఉంచెను. నిజానికి, ఈ పరిస్థితి జెబూలూనుకు అనుకూలంగా వాణిజ్యము ఓడల ద్వారా వెళ్లి వచ్చే ప్రయాణము తీరమునకు సమీపము ఎందుకంటే కీషోను నది Esdraelon ప్రాంతము గుండా జెబూలూనుకు దక్షిణపశ్చిమంగా మరియు ఆషేరు దక్షిణ సరిహద్దు, మధ్యధరా సముద్రములోనికి ఖాళీ చేయబడును. ఇది ఉత్తరమునకు దూరముగా కాకుండా, సముద్రానికి మరియు అక్కో రేవుకు పెద్ద ఉమ్మడి రహదారి. అయితే, జెబూలూను వర్తకులు ఆషేరు చుట్టు తిరిగి వెళ్లే కన్నా సరాసరి దక్షిణ సముద్రము లోనికి, ఆ దేశంలో నివసించే ఇతర వంశముల వలె చేసినట్లు వారు కూడా చేసిరి: వారి వస్తువులు ఇతరులకు చెందిన ఆ దేశము గుండా రవాణా చేయుటకు వారు చెల్లించేవారు. ఈ విధముగా, జెబూలూను, యొక్క **పొలిమేర** (ఉత్తర-పశ్చిమ సరిహద్దు) **సీదోను వరకు**, ఒక "ఓడ రేవు"గా "నౌకలకు" వర్తకము ప్రచారము చేయుచు నుండెను.

కొద్ది మంది "సీదోను" అనేది జెబూలూను మనుష్యులు సీదోను రేవు నుండి వచ్చే సీదోను ఓడలపై బానిసలుగా పనిచేసేవారని ఆలోచిస్తారు. అది జెబూలూను మరియు ఇశ్శాఖారు ఇరువురి యొక్క సంతతికి ఒక అవకాశం (49:15b), వారి సహూదరులకు జెబూలూను మనుష్యులకు చాలా వ్యత్యాసము వున్నది: చాలా భాగము వరకు, వారు బలవంతులుగా, ధైర్యము కలిగి, మరియు ధీరులుగా కనబడుదురు. వారు వారిని వారు మరియు వారి యుద్ధములనుండి రక్షించుకొను మనుష్యులు; వారు సులువుగా మోసగించబడి, మితిమీరిన శక్తితో, లేక బానిసత్వము లోనికి బలవంతముగా వెళ్లే వారు కాదు. మోషే ఆశీర్వాదములో సమాంతరమైన వచనము జెబూలూను మనుష్యలు "సముద్రముల సమృద్ధిని పీల్చు" లక్షణాలను కలిగియుందురని సూచించెను (ద్వితీ. 33:19). NIV దీనిని

ఇంకా బలమైన మాటల్లో చెప్పెను, “వారు సముద్రపు సమృద్ధిపై విందు చేయును.” ఇది వారు వారి వర్తకమునకు వచ్చిన అవకాశాలను ప్రయోజనకరంగా తీసుకొనెను, కాని స్తబ్దుగా నిల్చుని లేక వారిని వారే బలవంతముగా సీదోను ఓడలలో బానిస పనికి అనుమతించుకొనలేదు. శక్తివంతులైన వర్తకులుగా, వారు తమ స్వంత గమ్యాన్ని నియంత్రించుకుంటూ మరియు సముద్రము నుండి వచ్చే మంచి వస్తువుల యొక్క సమృద్ధిని బట్టి ఆనందించు చుండెను.

ఇతర ప్రకరణలు జెబూలూను మనుష్యులు బలవంతులు మరియు ధైర్యవంతులైన యోధులనే నిజాన్ని నిర్ధారించును. కనానీయులకు వ్యతిరేకముగా పోరాడి వారికి వారే ఒక పేరును సంపాదించుకొని, మరియు వారు దెబోరా యొక్క కీర్తనలో ఈ విధముగా స్తుతింపబడిరి “మరణభయము లేక ప్రాణము తృణీకరించుకొనిన జనము” (న్యాయాధి. 5:18). ఇదే విధమైన లక్షణాలు గిద్యోను సమయములో కనపడెను, ఎప్పుడైతే-దీనికి విరుద్ధంగా మిద్యానీయులను ఓడించుటకు ఇశ్శాఖారు సహోదరుల నుండి- జెబూలూను యొక్క మనుష్యులు ఇతర ఇశ్రాయేలీయులతో జతకూడిరి (న్యాయాధి. 6:35). చివరికి, అన్ని వంశములు హెబ్రోను వద్ద ఒకే రాజ్యముగా విధేయతను కలిగి యుందుమని ప్రమాణము చేయుటకు దావీదును సమీపించినప్పుడు, జెబూలూను వంశము అతని సైన్యమునకు అతి పెద్ద సంఖ్యలో పోరాట పురుషులను ఇచ్చుటలో దోహదపడెను (1 దిన. 12:23-40). ఏబదివేలమంది జెబూలూనీయులు నేర్పు మరియు నిబద్ధత కలిగిన యోధులు “మనస్సునందు పొరపులేకుండా” వున్నవారు (1 దిన. 12:33).

*ఇశ్శాఖారు (49:14, 15)*

**వచనములు 14, 15.** ఇశ్శాఖారు లేయాకు ఐదవ కుమారుడు మరియు యాకోబు యొక్క తొమ్మిదవ కుమారుడు (30:14-18). ఇతని నుండి వచ్చిన వంశమును న్యాయాధిపతులలో చాలా నిర్లక్ష్యం చేసారు. ఈ వంశము మరియు కనానీయులపై వారి యుద్ధములలో (న్యాయాధి. 1) అలాగే భద్రపరచిన సమాచారములో కూడా, ఇశ్శాఖారు ప్రస్తావించబడలేదు. అయితే, ఇశ్శాఖారీయులు దెబోరాతోను మరియు బారాకుతోను సీసెరాకు మరియు వారి సైన్యమునకు వ్యతిరేకముగా చేసిన యుద్ధములో మనకు కనబడిరి (న్యాయాధి. 5:15). ఆ సందర్భములో దేవుడు కనానీయుల తొమ్మిదివందల ఇనుప రథములను కీషోను వాగు వెంబడి లోయలో కొట్టుకొనిపోయేలా చేసెను. అప్పుడు సీసెరా సైన్యమును ఇశ్రాయేలీయులు సులువుగా ఓడించెను (న్యాయాధి. 4:1; 5:31), కాని ఈ విజయములో ఇశ్శాఖారీయుల పాత్రను ఆ వాక్యము చెప్పలేదు.

న్యాయాధిపతుల ప్రకారం, ఇశ్శాఖారీయులు మిద్యానీయులకు, అమాలేకీయులకు, మరియు తూర్పుకు చెందినవారికి వ్యతిరకముగా గిద్యోను చేసిన యుద్ధములో పాల్గొనలేదు. ఈ ఆక్రమణదారులు యొర్దానును దాటి మరియు

ఇశ్శాఖారు యొక్క గిరిజన ప్రాంతమైన యెజ్రెయేలు మైదానముపై దాడి చేసిరి (న్యాయాధి. 6:33; యెహో. 19:17-23 చూడుము); అయినా, వారి దురాక్రమణను ఆపకుండా, వారికి లొంగిపోయినట్లు కనబడెను. కాబట్టి, దేవుని ఆత్మ గిద్యోనుపైకి వచ్చినప్పుడు, మనష్శీయులకు, ఆషేరు, జెబూలూను, మరియు నఫ్తాలి గోత్రములను యుద్ధమునకు రమ్మని దూతలను పంపెను (న్యాయాధి. 6:34, 35), కాని అతడు వారి దేశమును కాపాడుకొనుటకు ఇశ్శాఖారును పిలుచుటకు ప్రయత్నము చేయలేదు. దురాక్రమణదారులను వ్యతిరేకించుటకు బదులుగా, వారు వారి ఇష్టప్రకారము వారికి బానిసలగుటకు అప్పగించుకొనెను.

ఈ చారిత్రాత్మక సమాచారము యాకోబు యొక్క ప్రవచణాత్మకమైన ఆశీర్వాదము/శాపము ఇశ్శాఖారు వంశీయులు **బలమైన గార్ధభము** కాని అతడు **రెండు దొడ్ల మధ్య పండుకొని విశ్రాంతి మంచిదగుటయు ఆ భూమి రమ్యమైనదగుటయు** చూచెను. ఇక్కడ వాడిన హెబ్రీ పదము, מִשְׁפְּתַיִם (*mishpethayim*), అనిశ్చితమైన అర్థము కలిగిన ద్వంద్వ పదము. NASB దానిని “గొర్రెలదొడ్డి,” NEB దానిని “పశువుల కొట్టు” గా అన్వయించును. ఈ సంస్కరణలు 49:14, 15a ఇశ్శాఖారుకు యొర్దానుకు దక్షిణంగా సారవంతమైన మైదానములో ఆదర్శమైన, ప్రశాంతమైన విశ్రాంతి స్థలము అని అర్థము చెప్పును. 49:15b ఈ వంశము పురాతన వ్యక్తులకు, వారిని **వెట్టిచేయు దాసులు**గా (బానిసత్వము).[16]

చేయునని అర్థము చెప్పును. ఈ దృశ్యానికి విరుద్ధంగా, KJV, NIV, NAB, TEV, మరియు ఇతర అధికార పక్షములు *mishpethayim*ను “జీను సంచులు” లేక “భారము” ఆ గాడిద మోయవలెను. ఒక గాడిద సహజముగా భారామును మోసే జంతువు, సరుకులు మోసే పనిని వ్యతిరేకించి ఒక రధమును యుద్ధములోనికి లేక తన శత్రువులను దాడి చేయుటకు ఒంటెపై వెళ్లే యోధుడు (న్యాయాధి. 4:13-16; 6:5). ఈ హెబ్రీ పదము యొక్క అర్థము పండితులచే వివాదము చేయబడును కనుక, మనము ఇక్కడ దాని అర్థముపై ఖచ్చితముగా చెప్పలేము. గిద్యోను యుద్ధ సందర్భములో అయినా, ఇశ్శాఖారు వంశము రెండు దొడ్ల మధ్య పడుకొని, నిశ్శబ్దంగా దురాక్రమణదారులకు వారి దేశమును అప్పగించి గాడిదల వలె ప్రవర్తించడం స్పష్టముగా కనబడెను. శత్రువులపై పోరాడి మరియు వాగ్దాన దేశములో విజయము గూర్చి దేవుని వాగ్దానాలను నమ్మడానికి బదులుగా, వారికి అప్పగించుకొని మరియు కేవలం వున్నాం అనేలా, అన్య యజమానులకు బలవంతముగా సేవ చేసే జంతువులుగా మారెను.

## ఉపపత్నుల కుమారులు (49:16-21)

**16దాను ఇశ్రాయేలు గోత్రికులవలె**
**తన ప్రజలకు న్యాయము తీర్చును.**
**17దాను త్రోవలో సర్పముగాను**

**దారిలో కట్లపాముగాను ఉండును.**
**అది గుఱ్ఱపు మడిమెలు కరచును**
**అందువలన ఎక్కువాడు వెనుకకు పడును.**
**18యెహోవా, నీ రక్షణకొరకు కనిపెట్టి యున్నాను.**
**19బంటుల గుంపు గాదును కొట్టును**
**అతడు మడిమెను కొట్టును.**
**20ఆషేరునొద్ద శ్రేష్ఠమైన ఆహారము కలదు**
**రాజులకు తగిన మధుర పదార్థములను అతడిచ్చును.**
**21నఫ్తాలి విడువబడిన లేడి**
**అతడు ఇంపైనమాటలు పలుకును.**

*దాను (49:16-18)*

**వచనము 16.** యాకోబు యొక్క ఐదవ కుమారుడు, దాను, బిల్హా యొక్క మొదటి కుమారుడు, రాహేలు యొక్క దాసి (30:5, 6). ఆ కుటుంబ అధిపతిచే ఆశీర్వదింపబడ్డ ఉపపత్నుల కుమారులలో మొదటివాడు. నిజానికి దాను రెండు-భాగాల ఆశీర్వాదమును పొందెను, మొదటి భాగము: "**దాను** [דָּן, *Dan*] **ఇశ్రాయేలు గోత్రికులవలె తన ప్రజలకు న్యాయము** [דִּין, *din*] **తీర్చును.**" దాను అనే పేరుకు "న్యాయామూర్తి" అనే అర్థమే కాకుండా "ఒక పక్షమున వ్యాజ్యమాడు" లేక "తీర్పు తీర్చు" అని కూడా అర్థము. ఈ పేరు అతడు పుట్టినప్పుడు రాహేలు యొక్క మానసిక పరిస్థితిని చూపించును. ఆమె మొరపెట్టి, "దేవుడు నాకు తీర్పు తీర్చెను" అని అతనికి "దాను" అని పేరుపెట్టెను (30:6).

దాను తన ప్రజలకు ఎలా న్యాయము (తీర్పు) చేయును? దేవుడు అతనిని ఇశ్రాయేలు ప్రజలకు తీర్పు తీర్చే వానిగా వివరించెను (ద్వితీ. 32:36; కీర్తనలు 135:14; కీర్తనలు 72:2 చూడుము), కొంతమంది ఇక్కడ "ప్రజలు" అంటే ఇశ్రాయేలు దేశమును సూచించును.[17] మనము ఎప్పుడు దాను వంశము దేశము అంతటిని న్యాయము లేక తీర్పు తీర్చుటను చదవలేదు, ఈ ప్రవచనము తన స్వంత వంశమునకు అన్వయించుట ద్వారా మనము బాగుగా అర్థము చేసికొనవచ్చు. ఈ తీర్పులో భాగము ఫిలిష్తీయులపై సమ్సోను యొక్క విజయము గుండా కావచ్చును (న్యాయాధి. 14-16), దాను వంశీయులపై అతడు నలభై సంవత్సరాలు కఠిన నియమము పోషించెను (న్యాయాధి. 13:1).

**వచనము 17.** యాకోబు ఇంకా దానును గూర్చి **దాను త్రోవలో సర్పముగాను దారిలో కట్లపాముగాను ఉండును: అది గుఱ్ఱపు మడిమెను కరచును.** ఇది ఆ గుఱ్ఱము పైకి లేచినట్లు చేసి దాని నడపు వాడిని వెనుకకు పడేలా చేయును. పండితులు పాలస్తీనాలో ఇరవై రకముల విష సర్పములను కనుగొన్నారు, మరియు ఒకటి "కొమ్ము పాము," ప్రమాదకరమైన పసుపు విషసర్పము. దాని కళ్ల పైభాగములో ఒకటి వుండి అది కొమ్ములా అనిపించును; మరియు అది రాళ్లలో లేక

ఇసుకలో దాగి యుండి, దానిని గమనించకుండా అలా వెళ్లే జంతువులను లేక మనుష్యులను చంపును. కొన్ని Jewish Targums అలాగే చాలా మధ్యయుగ యూదియా వ్యాఖ్యానాలు సమ్సోనును ఫిలిష్తీయులను చంపిన మరణకరమైన శక్తి కలిగిన విష సర్పముగా గుర్తించెను.[18]

దానీయులు అకస్మాత్తుగా లాయిషు దేశమును నాశనము చేయుట ఇంకొక అంగీకరించలేని ఉదాహరణ. ఫిలిష్తీయులకు వ్యతిరేకముగా నైరుతి భాగములో వారిని వారు ఇంక ఎంత మాత్రము పోషించుకొనలేక, ఆరు వందల మంది దానీయులు వారి వంశము నివసించుటకు ఒక మంచి స్థలము వెదకుచూ తూర్పు వెళ్లెను. వారు ప్రశాంతమైన తూర్పునకు చెందిన కనానులో లాయిషు పట్టణమునకు వచ్చెను; మరియు అక్కడ, ఆ మొత్తము జనాభాను నాశనము చేసి మరియు ఆ పట్టణమును తగులబెట్టి, అకస్మాత్తుగా చంపి, ఒక విష సర్పము వలె నుండెను. దానితర్వాత, ఆ పట్టణమును వారు మరలా నిర్మించి మరియు దానికి వారి పూర్వీకుడు, యాకోబు యొక్క కుమారుడు దానును బట్టి “దాను” అని పేరు పెట్టిరి. వారు ఒక ప్రతిమను చెక్కి మరియు అక్రమ యాజకత్వమును ఏర్పాటు చేసిరి (న్యాయాధి. 18:1-30). వారు అక్కడ అష్షూరీయులు క్రీ.పూ. 722లో వచ్చేవరకు, మరియు వారిని వారి విగ్రహారాధనను బట్టి మరియు దోషమును బట్టి వారిని చెరపట్టే వరకు కొనసాగిరి.

**వచనము 18.** దానును ఆశీర్వదిస్తూ చివరిలో యాకోబు అకస్మాత్తుగా దేవునికి ఒక చిన్న ప్రార్థన చేసెను: **యెహోవా, నీ రక్షణకొరకు కనిపెట్టి యున్నాను.** యాకోబు మాటల్లో ఈ ఏడ్పు అసాధారణమైనది. ఇది దాను యొక్క గొప్ప వీరుడైన, సమ్సోనును గూర్చి ప్రవచనమా, ఎవరైతే తన అహంకారమును బట్టి తనను నైతికంగా మరియు ఆత్మీయంగా హీనంగా చేసుకొని, వేలకొలది ఫిలిష్తీయులతో సహా పడిపోయెను? బహుశా ఇది దాను సంతితివారు విచక్షణారహితంగా (లాయిషు) నగరములో వున్న నివాసితులను చంపిన నిందను బట్టి తన భయమును తెలియజేయుట. మరణ పడకపై ఆశీర్వాదము యాకోబు తన కుమారులలో కొంతమంది మరియు వారి సంతతి భవిష్యత్తులో యేమవుదురో అని ఆందోళన పడుట స్పష్టము. ఆ ముసలివాడు మరణమును సమీపించినప్పుడు, పాత పాపములు బహుశా ఒకసారి గుర్తు వచ్చి యుండవచ్చు. అతడు తన ఒడిదుడుకులను బట్టి అలాగే తన కుమారులను బట్టి; వారందరూ వారికి అవసరమైన దేవుని యొక్క కృప మరియు రక్షణకు కొరకు నిలిచెనని అతడు తెలుసుకొనెను.

*గాదు (49:19)*

**వచనము 19. గాదు** లేయా దాసియైన, జిల్పా యొక్క మొదటి కుమారుడు మరియు యాకోబు యొక్క ఏడవ కుమారుడు (30:10, 11). ఇతని గూర్చి ఈ వచనములో సంక్షిప్తంగా హెబ్రీలో ఆరు పదాలు కలిగివుండెను, మరియు అందులో

మూడు “గాదు” అనే పేరును చెప్పును. హెబ్రీ పదము גד (*gd*) ను ఉపయోగించి మరియు ఇతర అక్షరములను కలిపి, రచయిత వివిధ పదములను పెట్టి “దాడి” అనెను: **దాడిచేయువారు అతడిపై దాడి చేయును, కాని అతడు వారి మడిమెను కొట్టును.** NIV చెప్తుంది, “బంటుల గుంపు గాదును కొట్టును, అతడు మడిమెను కొట్టును.”

గాదు వంశము యొర్దానుకు తూర్పున, సంప్రదాయక దేశమైన కనానుకు వెలుపల నివసించెను. వారికి వారి శత్రువులు వారి ప్రదేశములోనికి చొరబడకుండా ఎటువంటి సహజ సరిహద్దు లేకపోవడం వలన, వారి వారి గిరిజన వారసత్వమును చాలా కష్టముగా పోషించెను. వారు మోయాబీయులచే దక్షిణంగా, అమ్మోరీయులచే తూర్పువైపు, మరియు ఈశాన్యంగా అరామీయులు చుట్టుముట్ట బడెను. గాదు మోయాబు రాయి దగ్గర ప్రస్తావించబడెను (9వ శతాబ్దము క్రీ.పూ.లో), ఎక్కడైతే మోయాబు రాజు, మేషా, గాదు పట్టణమైన అతారోతును, దాని నివాసితులందరినీ వధించి దానిని స్వాధీనం చేసుకొనెనని పేర్కొనెనో అక్కడ చెప్పబడెను. ఇలా చాలామందిని చంపుటకు కారణం అది తన కీమోషు దేవతను అలాగే మోయాబీయులను తృప్తి పరచుటకని ఇవ్వబడెను.[19] గాదు చిన్న వంశము అవడం వలన, వారు వారిపై “దాడిచేసే” “బంటుల” నుండి కాపాడుకొనుటకు వారు నిపుణులైన యుద్ధ యోధులుగా మారవలసి వచ్చెను (1 దిన. 12:8). మోషే ఆశీర్వాదములో, వారు ఉగ్రమైన సింహపుపిల్ల వలె వివరించబడిరి (ద్వితీ. 33:20, 21). వారి ప్రాథమిక ఎత్తుగడ ఏంటంటే కుయుక్తి మరియు వెనుక నుండి మెరుపుదాడి, మరియు ఇందువలనే యాకోబు యొక్క ప్రవచనము వారు వారి శత్రువుల “మడిమెల మీద కొట్టును” అని చెప్పును.

*ఆషేరు (49:20)*

**వచనము 20. ఆషేరు** యాకోబు యొక్క ఎనిమిదవ కుమారుడు మరియు జిల్పా యొక్క రెండవ సంతానము. లేయా అతనికి “ఆషేరు” (“ఆనందం”) అని పేరు పెట్టెను ఎందుకనగా ఆమె తన దాసి యాకోబునకు రెండవ కుమారుని ఇచ్చెనని మిక్కిలి సంతోషించెను (30:12, 13). యాకోబు మరణ పడకపై ఆషేరుకు ప్రవచనము, **ఆషేరునొద్ద శ్రేష్ఠమైన ఆహారము కలదు.** దీని అర్థము అతని సంతతి గొప్పగా ఆశీర్వదింపబడిన వంశము; కనానులో వారికి కేటాయింపబడినది గలిలయకు వాయువ్యంగా మధ్యధరా సముద్రము దిగువున వున్న సారవంతమైన భాగము. మోషే యొక్క ఆశీర్వాదము ఆషేరును “తన సహోదరులకంటె కటాక్షము నొందును.” అతడు “తన పాదములను తైలము [ఒలీవ]లో ముంచుకొనును,” అంటే దాని అర్థము అతడు గొప్ప ఐశ్వర్యమును అనుభవించును మరియు అతడు బ్రదుకు దినములలో “విశ్రాంతి” కలుగును (ద్వితీ. 33:24, 25).

సమయము గతించిన కొలది, ఆషేరు యొక్క వారసులు బైబిలు గ్రంథములో ఒక వ్యత్యాసమైన విధముగా విశ్లేశించబడ్డారు. వారి సంతోషమైన మరియు

అభివృద్ధికరమైన జీవితము ఒక భావిసూచకమైన భాగము కలిగియుంది, అది దేవుని ప్రజలకు విపరీతమైన ఆత్మీయ మరియు రాజకీయ సమస్యలను కలిగించెను. న్యాయాధిపతుల గ్రంథకర్త ఆషేరు వంశమును గూర్చి అమర్యాదగా చెప్పుచు, ఇలా వివరించెను "ఆషేరీయులు దేశానివాసులైన కనానీయులను వెళ్లగొట్టక వారిమధ్య నివసించిరి" (న్యాయాధి. 1:32). అతడు కనానీయుల ముఖ్య పట్టాణములను, ఫెనికియా సముద్రతీరమును కలిపి, ఏదైతే బహుశా ఆషేరు యొక్క కొన్ని ఉత్పత్తులకు ఎగుమతి కేంద్రముగా మారునో దానిని ప్రస్తావించెను. యాకోబు యొక్క ఈ వంశము వారు నైతిక మరియు ఆత్మీయ విలువలలో రాజీపడడం అనివార్యముగా చేసుకోవడం కంటే సమృద్ధియైన వ్యాపారమును విదేశీయులతో కలిగియుండుట గురించే ఆందోళన చెందారు. దెబోరా కీర్తన ఆషేరీయుల నిష్క్రియాత్మక తటస్థ వైఖరిని చెప్తుంది. వారు సీసెరా యొక్క కనానీయుల సైన్యము ఎఫ్రాయిమీయులపై దాడి చేసినప్పుడు ఇబ్బందులతో చుట్టుముట్టిన వారికి సహాయపడవలెను (న్యాయాధి. 4:13; 5:17).

ఆషేరు గూర్చి యాకోబు ప్రవచనము రెండంచుల ఖడ్గము: అతడు శ్రేష్ఠమైన ఆహారము కలిగి యుండుననే దీవెన; అయితే, వారి రాజ మధుర పదార్థములు వారికి శాపముగా మారెను. ఈ వాక్యకూర్పు సమీప కనానీయుల పట్టణ రాజులతో మరియు అక్కో మరియు సీదోను వంటి విదేశీ ఓడరేవుల పట్టణ-దేశాలతో సంపన్న వాణిజ్యమును సూచించును (న్యాయాధి. 1:31). దీని సారాంశము, ఆషేరు యొక్క వారసులు దేవుడు వారికిచ్చిన ఆశీర్వాదములను ఉపయోగించి వారిని వారే సంపన్నులుగా చేసుకోలేదు కాని, అన్య పాలకులు కూడా జీవించి మరియు బలపడేలా చేసారు.

*నఫ్తాలి (49:21)*

**వచనము 21.** నఫ్తాలి రాహేలు యొక్క దాసియైన, బిల్హా రెండవ కుమారుడు (30:7, 8). యాకోబు యొక్క ఆశీర్వాద వచనములు ఈ శతాబ్దాలన్నిటిలో వివిధ రకములుగా అర్థము చేసుకొనబడినవి. LXX మరియు అరామిక్ అనువాదములు MT నుండి వేరుగానుండును (క్రీ.శ. 800 ఉత్పత్తి). 21వ వచనముకు Victor P. Hamilton ఆరు ప్రధాన వ్యాఖ్యలను తయారుచేసెను; ఇందులో ఐదు నఫ్తాలి వంశమును గూర్చి సానుకూలంగా లెక్కింపబడగా, ఒకటి ప్రతికూలంగా నుండెను.[20] ఆ కుటుంబ అధిపతి ఏమి అంచనా వేస్తున్నాడో ఎవరు ఖచ్చితముగా చెప్పలేకపోయినా, రెండు అవకాశాలు మాత్రం మిగతా వాటికంటే ఒకేలా వున్నట్టు కనబడెను. మొదటిది NASAB లో వాడబడెను: **నఫ్తాలి విడువబడిన లేడి, అతడు ఇంపైనమాటలు పలుకును.** రెండవది NIV లో కనబడును: "నఫ్తాలి విడువబడిన లేడి అది అందమైన లేడిపిల్లలను కలిగియుండును."

ఈ వచనము యొక్క మొదటి భాగము వాస్తవంగా రెండు అనువాదాలలో ఒకేలా వుంది, నఫ్తాలిని ఒక ఆడ లేడితో పోల్చడం ఎలా అంటే "విడిచిపెట్టు" లేక

“విడువబడిన.” ఈ వచనము యొక్క రెండవ భాగము NASB లో ఇలా చెప్పబడెను, “అతడు అందమైన మాటలను ఇచ్చును”; నఫ్తాలిని లేడితో పోల్చడం నుండి నిష్క్రమిస్తున్నట్లు వుంది, ఎందుకంటే ఒక ఆడ లేడి “అందమైన పదములు” మాటలాడలేదు. అయితే, ఆ సారూప్యతను ఉంచుటకు “అందమైన మాటాలు పలుకు” అని చెప్పెను (NIV; NRSV చూడుము). “విడువబడిన లేడి” అనే పోలిక నఫ్తాలి గలిలయ సముద్రానికి ఉత్తర మరియు పశ్చిమంగా అక్కడక్కడా జనసంద్రమైన ఆ ప్రదేశమును సూచిస్తున్నట్లు కనబడుతుంది. వారికి వారి గిరిజన ప్రదేశములో అన్యమత నివాసితుల నుండి తక్కువ వ్యతిరేకత ఉండుట వలన, నియంత్రణ లేని లేడి వలె విస్తరించుటకు సాధ్యపడెను.

ఇతర పాత నిబంధన సూచికలలో, నఫ్తాలి వంశము “అందమైన మాటలు పలుకుటకు” గుర్తించబడలేదు, కాని నిర్ణయాత్మక ఆచరణలు చేయుట వలన గుర్తించబడెను. వారు జెబూలూనీయులతో కలిసి దెబోరా యొక్క పిలుపుకు సీసెరాచే నడపబడుచూ తొమ్మిదివందల ఇనుప రథములను కలిగిన గొప్ప సైన్యమును ఎదుర్కొనుటకు వేలకొలది మనుష్యులను పంపెను (న్యాయాధి. 4:3, 6, 10). సీసెరా గలిలయలో అనేక వంశములకు ప్రధానముగా ముప్పు పొంచియుంచెను, కాని నఫ్తాలీయులు వారి మీద గొప్ప విజయము పొందుటకు దెబోరాకు మరియు బారాకుకు సహాయపడెను. అయితే, వారి స్వంత భూభాగములో, కనానీయుల వాయువ్య పట్టణములైన: బేత్షెమెషు మరియు బేతనాతు వారిని వెళ్లగొట్టలేదు. బదులుగా నఫ్తాలీయులు “వారిమధ్య నివసించి” మరియు వారిచే వెట్టి పనులు చేయించుకొనిరి (న్యాయాధి. 1:33).

### రాహేలు యొక్క కుమారులు (49:22-27)

**22యోసేపు ఫలించెడి కొమ్మ**
**ఊట యొద్ద ఫలించెడి కొమ్మ**
**దాని రెమ్మలు గోడమీదికి ఎక్కి వ్యాపించును.**
**23విలుకాండ్రు అతని వేదించిరి**
**వారు బాణములను వేసి అతని హింసించిరి.**
**24యాకోబు కొలుచు పరాక్రమశాలియైనవాని హస్త బలమువలన**
**అతని విల్లు బలమైనదగును.**
**ఇశ్రాయేలునకు బండయు**
**మేపెడివాడును ఆయనే.**
**నీకు సహాయము చేయు నీ తండ్రి దేవునివలనను**
**పైనుండి మింటి దీవెనలతోను**
**25క్రింద దాగియున్న అగాధజలముల దీవెనలతోను**
**స్తనముల దీవెనలతోను గర్భముల దీవెనలతోను**

**నిన్ను దీవించు సర్వశక్తుని దీవెనవలనను**
**అతని బాహుబలము దిట్టపరచబడును**
**[26]నీ తండ్రి దీవెనలు నా పూర్వికుల దీవెనలపైని**
**చిరకాల పర్వతములకంటె హెచ్చుగ ప్రబలమగును.**
**అవి యోసేపు తలమీదను**
**తన సహోదరులనుండి వేరుపరచబడిన**
**వాని నడినెత్తిమీదను ఉండును.**
**[27]బెన్యామీను చీల్చునట్టి తోడేలు**
**అతడు ఉదయమందు ఎరను తిని**
**అస్తమయమందు దోపుడుసొమ్ము పంచుకొనును.**

*యోసేపు (49:22-26)*

**వచనము 22.** యోసేపు యాకోబు యొక్క పదకొండవ కుమారుడు మరియు రాహేలు యొక్క మొదటివాడు (30:22-24). అతడు తన తండ్రికి ఇష్టుడైన కుమారుడు అయినందున (37:3; 45:28; 46:30), యాకోబు యొక్క పొడవైన ఈ ఆశీర్వదమును బట్టి మనము ఆశ్చర్యపడనవసరంలేదు. ఇది ఒక అలంకారిక రూపమైన వాక్యముతో ప్రారంభమయ్యి యోసేపును ఒక చెట్టు యొక్క **ఫలించెడి కొమ్మ** (בֵּן פֹּרָת, *ben porath*) అని గుర్తించును. ఈ హెబ్రీ పరిభాషకు అక్షరాలా అర్థము "ఫలించేదాని కుమారుడు" (చెట్టు).[21] హెబ్రీలో కాని అరామిక్ నందు కాని "కుమారుడు" అనే రూపకము నాణ్యత మరియు గుణశీలత యొక్క సమర్థతను సూచించును. ఇది క్రొత్త నిబంధన కాలములోను వుంది,యోసేపు అను ఒకడుండెను, అతని పేరు "హెచ్చరిక పుత్రుడు" అను అర్థమిచ్చు"బర్నబా" (అపొ. 4:36). ఇలాంటి రూపకమే కీర్తనలు 80:14, 15 లో కనుగొనబడెను, ఏదైతే ఇశ్రాయేలును ప్రతీకాత్మంగా దేవుడు నాటిన "ద్రాక్షావల్లి"గా వివరించును. ఆ దేశమంతా మొత్తముగా దేవుని యొక్క "కుమారుడు" అని కూడా సూచించబడెను (నిర్గమ. 4:22; హోషే. 11:1).

యోసేపు మీద తన దీవెనలను కొనసాగిస్తూ, యాకోబు అతనిని **ఊట యొద్ద ఫలించెడి కొమ్మ** అని వర్ణించెను. ఈ చిత్రము నీతిమంతుడు నీటి యొద్ద నాటబడి ఫలించే చెట్టువలె ఉండునని పాత నిబంధనలో అనేక చోట్ల కనుగొందుము (కీర్తనలు 1:1-3; 92:12-14; యిర్మీయా 17:7, 8).

తర్వాత, యాకోబు, **దాని రెమ్మలు గోడమీదికి ఎక్కి వ్యాపించును** అని చెప్పెను. హెబ్రీ గ్రంథ భాగములో "రెమ్మలు" అనే పదము בָּנוֹת (*banoth*) గా అనువదించబడెను, దానికి అక్షరాలా "కుమార్తెలు" అని అర్థము. "కుమార్తెలు" అనే రూపకం ఒక చెట్టు యొక్క కొమ్మలు, *banoth* అనే పదానికి అక్షరాలా అర్థము అది కాదు. ఈ ఊహాచిత్రము ఒక అసాధారణమైన వృక్షము వేగంగా వ్యాపించి మరియు పెరిగి దానిని ఏది కుడా పట్టిఉంచలేదని సూచిస్తుంది.

కొంతమంది రచయితల ఆలోచన ఈ ఊహాచిత్రము యోసేపు యొక్క కొడుకు ఎఫ్రాయిము అనగా "అభివృద్ధి లేక ఫలము" అని అర్థము (41:52), ఎందుకంటే అతడు యాకోబు యొక్క అత్యంత ఫలవంతమైన వారసునిగా మారబోతున్నాడు. మరింతగా, యాకోబు యోసేపు కుమారుల యొక్క ఆశీర్వాదమును జ్ఞాపకము చేసికొనుచున్నాడు (48:3, 4)-బేతేలు యొద్ద దేవుడు అతనికి ప్రత్యక్షమయ్యి మరియు అతడిని ఫలింపచేసి మరియు విస్తారముగా చేయుదునని వాగ్దానము (35:11 చూడుము). ఈ ఆశీర్వాదమును యోసేపునకు ఇవ్వడం సహజం; తన ద్వారా, అది తన ఇద్దరు కుమారులు, ఎఫ్రాయిము మరియు మనష్షే భావి తరాలలో పరిపూర్ణత కనుగొనును.

**వచనము 23.** యాకోబు యొక్క ఆశీర్వాదములో అతని మానసిక స్థితి శ్రేయస్సు నుండి ప్రమాదముపైకి మారి అతడు యోసేపు గూర్చి ఇలా అనెను **విలుకాండ్రు అతనిని వేదించిరి**, వారు బాణములను **వేసి** అతని **హింసించిరి**. కొంతమంది వివరణలు యోసేపు యొక్క వారసులు వాగ్దాన దేశములో ఎదుర్కొనే వ్యతిరేకత మరియు యుద్ధతంత్రమును గూర్చిన ప్రవచనమని దీనిని అనువదించెను; అయితే, చాలా సాధారణంగా ఈ సందర్భంలో యాకోబు యోసేపు యొక్క ప్రారంభ జీవితమును గూర్చి అలంకార భాషలో కొనసాగిస్తున్నాడు (49:22 చూడుము). బాణములను రూపకముగా వాడటము పాత నిబంధనలో చాలా సార్లు కనబడును. దేవుడు దావీదు యొక్క శత్రువులపై బాణములను వేయుట గూర్చి ప్రతీకాత్మంగా చెప్పెను (కీర్తనలు 18:14). అలాగే, ఎవరైతే ప్రజలపై అపవాదులు చెప్తారో వారు వారిపై బాణములను వేయుచుండెనని వివరించెను (సామె. 25:18; 26:18, 19; యిర్మీ. 9:3, 8). యాకోబు ఆశీర్వాదములలో, అందువలన, ఆ విలుకాండ్రు మరియు వారి బాణములు యోసేపు యవ్వనుడిగా వున్నప్పుడు ఎదుర్కొన్న ప్రత్యర్థులను మరియు ఆరోపణలను సూచించినట్లు కనబడును.

మొదట, అతని సహోదరులు "అతనిమీద పగపట్టిరి" (37:4, 5, 8) ఎందుకంటే అతడు యాకోబు యొక్క ఇష్టుడైన కుమారుడు, అందువలన వారు అతనిని ఐగుప్తుకు వెళ్లుచున్న మిద్యానీయులకు అతనిని అమ్మివేసిరి. 49:23 లో "వేదించిరి" అనే పదముగా (שָׂטַם, *śatam*) అనువదించబడి, అదే పదము ఏశావుకు యాకోబుపై అతడు చేసిన ద్రోహము వలన కలిగిన పగను వివరించుటకు వాడెను. దీనికి అక్షరాలా "పగ పట్టెను" (27:41) అని అర్థము, మరియు ఇది యోసేపు ద్వేషమును మరియు పగను దాచుకొని తన సహోదరుల మీద వారి తండ్రి చనిపోయిన తర్వాత ప్రదర్శించునేమో అని భయపడుటను కూడా వర్ణించును (50:15).

**వచనము 24**. యోసేపు యొక్క స్పందన యుద్ధతంత్రము తనకు వ్యతిరేకముగా వచ్చినప్పుడు తనను తాను రక్షించుకొనుటకు **పరాక్రమశాలియైనవాని హస్త బలమువలన అతని విల్లు బలమైనదగును.** ఈ ఊహాచిత్రము యోసేపు బలవంతుడు, ధైర్యవంతుడు, మరియు తన శత్రువులపై

పోరాటము చేసి విజయము నొందును అని సూచించును. అయితే, తర్వాత వాక్యము వ్యతిరేకతలలో కూడా యోసేపు వ్యాప్తి చెందడానికి గల కారణాన్ని తెలుపును: అతడు దేవుని సహాయమును పొందెను. ఈ భాగములో, దేవుడు ఇతర బైబిల్ కవితల కన్నా అనేక రకాల పేర్లు మరియు శీర్షికలతో ప్రస్తావించబడెను. ఈ వచనములు యోసేపు కంటే యోసేపు యొక్క దేవుని గూర్చియే ఎక్కువ చెప్పును. యెహోవా యొక్క శక్తి ఈ వాక్యములో **యాకోబు కొలుచు పరాక్రమశాలి** ప్రతిబింబిస్తుంది. ఆయన మధురమైన సంరక్షణ అతడు తన ప్రజలను **మేపెడివాడు** అనే ఆలోచనను చిత్రీకరిస్తుంది (48:15 చూడుము), అలాగే అతని స్థిరత్వము మరియు రక్షణ **ఇశ్రాయేలునకు బండ** అనే హోదాను సూచించును.

**వచనము 25.** తర్వాతి శీర్షిక చరిత్రలో దేవుని యొక్క నిరంతర క్రియలను వివరించును: యాకోబు దేవునిని **నీకు సహాయము చేయు నీ తండ్రి దేవుడు** అని గుర్తించెను. యోసేపు తన తండ్రిలా గొలుసుల నుండి విడిపింపబడిన చరిత్రతో ఒక ముఖ్య బంధము వున్నదని అతడు ఎన్నడూ మర్చిపోకూడదు. యాకోబు యొక్క మాటలు తన కుమారునుకి **సర్వశక్తిగల** దేవునిని గుర్తుచేయుట (*’El Shadday*; 17:1), ఎవరైతే తన ముత్తాతయైన అబ్రాహామును పిలిచి మరియు ఆశీర్వదించెనో (12:1-3), అతడు పని చేయుచూ యోసేపు యొక్క జీవితములో తనను **పైనుండి మింటి దీవెనలతోను మరియు క్రింద దాగియున్న అగాధజలముల దీవెనలతోను స్తనముల దీవెనలతోను గర్భముల దీవెనలతోను** అని ఆ కుటుంబ అధిపతి ప్రస్తావించినది యోసేపు మరియు ఆసెనతు ఆ ఆశీర్వాదములను వారి ఇద్దరు కుమారుల జననం ద్వారా అనుభవించెను (41:50-52). ఇది సూత్రప్రాయంగా యోసేపు యొక్క భావి తరాలలో కూడా సంతానోత్పత్తి యొక్క దేవుని ఆశీర్వాదము కొనసాగునని తెలుపును.

**వచనము 26.** యాకోబు తన కుమారునికి గుర్తుచేస్తూ నీ తండ్రి తన పడ్రెండు కుమారుల **దీవెనలు** తన **పూర్వికులు** అబ్రాహాము మరియు ఇస్సాకు **దీవెనలను అధిగమించినవి**. అబ్రాహాముకు ఎనిమిది మంది కుమారులకు తండ్రి ఆయెను: హాగరు నుండి ఇష్మాయేలు (16:15), శారా నుండి ఇస్సాకు (21:2, 3), మరియు మిగిలిన ఆరుగురు కుమారులు కెతూరా వలన కలిగెను (25:1, 2). తిరిగి, ఇస్సాకు, కేవలం ఇద్దరు కుమారులు, ఏశావు మరియు యాకోబు లకు తండ్రి ఆయెను (25:24-26).

యాకోబు యొక్క దీవెనలు కర్మేలు పర్వతము మరియు హెర్మోను పర్వతములపై సారవంతమైన భూమి వలె-చిరకాల పర్వతములకంటె హెచ్చుగా-కనానులో సగం ఎండిన భాగము కంటే విరుద్ధంగా, ఆ దేశము మరియు పంట వేసవిలో ఎండిపోవును. యాకోబు యొక్క ఆశీర్వాదము దేవుడు మంచి విషయాలను తనపై కొనసాగించాలని చేసిన ప్రార్థన **అవి యోసేపు తలమీదను తన సహోదరులనుండి వేరుపరచబడిన వాని నడినెత్తిమీదను ఉండును.**

*బెన్యామీను (49:27)*

**వచనము 27.** చివరిగా, యాకోబు తన చిన్నవానికి, యోసేపు తర్వాత, తనకు అంత్యంత ఇష్టుడైన కుమారుడు, **బెన్యామీను**, రాహేలు చనిపోతుండగా పుట్టినవాడు (35:16-20). ఇక్కడ ఒక గొప్ప వ్యత్యాసము ఏంటంటే యూదా మరియు ఇతర పెద్ద సహోదరులు కాపాడవలసిన బలహీనమైన మరియు రక్షణలేని కుమారునికి (43:1–44:34), మరియు తర్వాత అతని వారసులు **చీల్చునట్టి తోడేలు**గా మారడం. స్పష్టంగా, ఈ ప్రవచానాత్మకమైన దీవెన తన భావితరాలకు సంబంధించి, యెహోషువ కాలము తర్వాత కనాను దేశములో రాబోయే కాలంలో సైనిక దోపిడీకి ప్రసిద్ధి చెందును. యాకోబు యొక్క వర్ణన అతనిని దోపిడీ చేసే తోడేలుతో పోల్చెను. ఇలాంటి జంతువు తన దాడులలో దుర్మార్గముగా నుండి మరియు **ఉదయమున ఎరను తినును.** యుద్ధము ముగిసిన తర్వాత అస్తమయమందు, బెన్యామీనీయుల సైన్యము వారి విజయమునుండి వచ్చిన **దోపిడీ సొమ్ము**ను పంచుకొనును. దీనికి ప్రారంభ ఉదాహరణ బెన్యామీయుడైన ఏహూదు అను రక్షకుని యొక్క యుద్ధ విజయము, మోయాబీయులకు వ్యతిరేకంగా యోర్దాను నదికి పశ్చిమంగా జరిగినది (న్యాయాధి. 3:15-30). ఈ వంశము యొక్క దోపిడీ గుణానికి ఇంకొక ఉదాహరణను, న్యాయాధిపతుల తర్వాతి కాలంలో కనబడును, బెన్యామీనీయులకు ఇతర ఇశ్రాయేలు గోత్రములకు మధ్య జరిగిన యుద్ధము (న్యాయాధి. 20:14-21). ఇశ్రాయేలునకు మొదటి రాజు, సౌలు, బెన్యామీను వంశమునకు చెందినవాడు; అతని మనుష్యులు "పరాక్రమశాలులు" అను కీర్తిని కలిగియుండిరి (1 దిన. 8:33, 40; 12:2).

## యాకోబు యొక్క మరణము (49:28-33)

**[28]ఇవి అన్నియు ఇశ్రాయేలు పండ్రెండు గోత్రములు. వారి తండ్రి వారిని
దీవించుచు వారితో చెప్పినది యిదే. ఎవరి దీవెన చొప్పున వారిని దీవించెను.
[29]తరువాత అతడు వారి కాజ్ఞాపించుచు ఇట్లనెను-నేను నా స్వజనులయొద్దకు
చేర్చబడుచున్నాను. [30]హిత్తీయుడైన ఎఫ్రోను భూమియందున్న గుహలో నా
తండ్రులయొద్ద నన్ను పాతిపెట్టుడి. ఆ గుహ కనాను దేశమందలి మమ్రే
యెదుటనున్న మక్పేలా పొలములో ఉన్నది. అబ్రాహాము దానిని ఆ పొలమును
హిత్తీయుడగు ఎఫ్రోనుయొద్ద శ్మశాన భూమి కొరకు స్వాస్థ్యముగా కొనెను. [31]అక్కడనే
వారు అబ్రాహామును అతని భార్యయైన శారాను పాతిపెట్టిరి; అక్కడనే ఇస్సాకును
అతని భార్యయైన రిబ్కాను పాతిపెట్టిరి; అక్కడనే నేను లేయాను పాతిపెట్టితిని. [32]ఆ
పొలమును అందులోనున్న గుహయు హేతుకుమారుల యొద్ద కొనబడిన దనెను.
[33]యాకోబు తన కుమారుల కాజ్ఞాపించుట చాలించి మంచముమీద తన కాళ్లు
ముడుచుకొని ప్రాణమువిడిచి తన స్వజనులయొద్దకు చేర్చబడెను.**

**వచనము 28.** యాకోబు యోసేపుతోను తన సహోదరులతోను 49:1-27లో చెప్పిన మాటలు సంక్షిప్తంగా, ఆ రచయిత ఇలా వ్రాసెను, **వారి తండ్రి వారిని దీవించుచు వారితో చెప్పినది యిదే.** యాకోబు యొక్క ఆ పండ్రెండు మంది కుమారులు ఇక్కడ **ఇశ్రాయేలు యొక్క పన్నెండు గోత్రములను** సూచించును. ఇంకా, రచయిత **ఎవరి దీవెన చొప్పున వారిని దీవించెను** అని చెప్పెను. సంవత్సరములు గతించుచుండగా, యాకోబు అంచనావేసినట్లుగా, ఆ కుమారుల నుండి అభివృద్ధి చెందిన వివిధ వంశములలో వారి పూర్వికుల వేరైన గుణ లక్షణాలలో కొన్ని వారి పైఖరిలో మరియు జీవన శైలిలో స్పష్టంగా చూడవచ్చు.

**వచనములు 29-33.** ఆ మూలపురుషుడు తన దీవెనలను ముగించిన తర్వాత, తన కుమారులకు ఒక పనిని **ఆజ్ఞాపించెను.** అతడు ఇలా ప్రారంభించెను, **నేను నా స్వజనులయొద్దకు చేర్చబడుచున్నాను.** ఇది మరణము సమీపించినది అని తెలిపే ఒక సభ్యోక్తి. తన ఆదేశము ఇది: **నా తండ్రులయొద్ద నన్ను పాతిపెట్టుడి.** ఈ పరిభాష అబ్రాహాము మరియు ఇస్సాకు కుటుంబ సంఘీభావమును వివరించును. అతని శరీరము **హిత్తీయుడైన ఎఫ్రోను పొలములో** . . . పూర్వికుల **గుహలో** వుంచవలెను (49:29). యాకోబు ఇంకా ఈ స్థలమును **ఆ గుహ మమ్రే యెదుటనున్న మక్పేలా పొలములో** వున్నదని సూచించెను (49:30a). శారా మరణించిన తర్వాత అబ్రాహాము ఆ పొలమును మరియు ఆ గుహను హేతు కుమారులనుండి కొనెను (49:32; 23:1-20 చూడుము).

క్రమముగా, ఆ మక్పేలా గుహ ఆ జాతికి శ్మశాన స్థలముగా మారెను. **అబ్రాహాము**, **శారా** (23:19; 25:9, 10), మరియు తర్వాత **ఇస్సాకు** (35:29) మరియు **రిబ్కా** అక్కడ పాతిపెట్టబడెను. చాలా సంవత్సరముల తర్వాత, యాకోబు **లేయాను** (49:31)[22] అక్కడ పాతిపెట్టబడెను. ఇదంతా యాకోబుకు చాలా ముఖ్యము ఎందుకంటే **కనాను దేశములో** అబ్రాహాము యొక్క వారసులకు దేవుడు శాశ్వత వారసత్వమును ఇచ్చెదనని వాగ్దానము చేసెను (49:30b).

యాకోబు మరియు తన యొక్క కుటుంబము ఆశ్రయ నివాసము వంటి దీవెనలను ఐగుప్తులో యోసేపు జోక్యంతో కనుగొన్నా, ఫరో యొక్క ఆశ్రయంలో, వారి నివాసము ఆ దేశములో తాత్కాలికము. వారు వాగ్దాన దేశమునకు చేరుకొనుటకు ఎంత సమయము తీసుకున్నా వారి గమ్యము దానిమీదనే ఉండెను (15:13-18). మరణము నుండి పునరుత్థానము అనే వాగ్దానము లేకున్నా, యాకోబు తన పూర్వికులతో మక్పేలా గుహలో పాతిపెట్టబడుట ఇశ్రాయేలు యొక్క భవిష్యత్తు పునరాగమనములో పాలుపంచుకొనుటకు ఇది ఒక విధానమనుకొనెను. **యాకోబు తన కుమారులకాజ్ఞాపించుట చాలించి. . . . ప్రాణమువిడిచి తన స్వజనులయొద్దకు చేర్చబడెను** (49:33).

## తదుపరి అధ్యయనము కొరకు:

## “షిలోహు” యొక్క అర్థము (49:10)

యాకోబు తన కుమారుల యొక్క ప్రవచాత్మకమైన ఆశీర్వాదములో, ఎక్కువ అయోమయం కలుగచేసేది యూదాతో తన ఆఖరి వాక్యం, యూదా యొద్ద “దండము” మరియు “రాజదండము” “షిలోహు వచ్చువరకు” కొనసాగును (49:10). సాంప్రదాయకంగా, ఆ వాక్యమును ఒక గొప్ప ప్రవచనముగా యూదులు మరియు క్రైస్తవులు చూచేవారు.[23] హెబ్రీ వాక్సరణీ అనేక విధములుగా అనువదించబడి మరియు పాఠ్య వ్యత్యాసాలు కలిగియుండి, కాలక్రమేణా ఈ వచనమునకు అనేక అర్థములు అభివృద్ధి చెందెను. వాటిలో కొన్ని ఇక్కడ సంక్షిప్తంగా చర్చిస్తున్నాము.

1. “షిలోహు వచ్చువరకు.” “షిలోహు వచ్చువరకు” అనే హెబ్రీ వాక్యము అనువదించబడవచ్చు, కాని KJV, ASV, మరియు NASB తర్జుమాలు సూచిస్తున్నట్లు “షిలోహు” అర్థము మెస్సీయ అనా? అరామిక్ “Targum of Onkoles” (మొదటి శతాబ్దము క్రీ.పూ.లో) “షిలోహు”కు ప్రత్యామ్నాయంగా *Meshiha* (“మెస్సీయ”) మరియు ఆయన “రాజ్యము” స్థాపించబడి మరియు అతని “ప్రజలు అతనికి విధేయులై యుందురు.”[24] అలాగే, మృత సముద్రపు ప్రతులు ఒక దానిలో 49:10ను Qumran community అర్థము చేసుకొని ఇలా బోధించును “నీతిగల మెస్సీయ” తరాలకు తన ప్రజలపై రాజరికము నిత్యము ఇవ్వబడును.[25] 49:10లో “షిలోహు”ను మెస్సీయగా అనువదించడం ప్రముఖముగా మారినా, “షిలోహు”ను కలిగియున్న ప్రతి ఇతర వాక్య పాఠ్యము ఒక పట్టణము పేరుగా వాడబడెను. ఎఫ్రాయిము సరిహద్దులో నున్న, షిలోహు అక్కడ దుర్మార్గమును చేయుటవలన నాశనము చేయబడెను (1 సమూ. 1:1-3; 2:12-17, 22-36; 4:1-22; కీర్తనలు 78:60-64). వందల సంవత్సరాల తర్వాత, యిర్మీయా షిలోహు యొక్క నాశనమును దేవుడు యెరూషలేము మరియు ఆ మందిరము మీదికి తన ప్రజలు తమ దుర్మార్గపు మార్గముల నుండి పశ్చాత్తాప పడకపోతే వారి మీదకు తీసుకువచ్చే దానికి గుర్తుగా వాడెను (యిర్మీ. 7:12-14; 26:6, 9). “షిలోహు” బహుశా మెస్సీయకు ఒక శీర్షికగా అంగీకరింపబడదు ఎందుకంటే క్రొత్త నిబంధన రచయితలు, చాలా పాత నిబంధన వాక్యములను యధాతధంగా చెప్పి, కాని ఎప్పుడు 49:10లో సూచించిన “షిలోహు”ను యేసు క్రీస్తుకు ఒక మెస్సీయ ప్రవచనములా చెప్పబడలేదు.

2. “యూదా షిలోహు వచ్చువరకు.” ఈ తర్జుమాలో హెబ్రీ వాక్యమును సూటిగా చదవడము వలన ఫలితము: “. . . అతడు [యూదా] షిలోహు వచ్చువరకు.”[26] అయితే, మనము దీనిని ఒకవేళ ఈ విధముగా అనువదిస్తే, ఆ

వాక్యము వ్యక్తిగతంగా యూదాను సూచించుట లేదుకాని, తన వారసులలో ఒకరిని లేక యూదా వంశమును సూచించును. ఆ వంశము లేక వ్యక్తిగతంగా ఒకరు షిలోహు నుండి ఇతర వంశముల మీద పాలన చేయును.

న్యాయాధిపతుల తరువాతి కాలంలో షిలోహు ఇశ్రాయేలీయుల ఆరాధన కేంద్రముగా ఉండుట నిజము, మరియు దేవుని మందసము అక్కడ వుంచబడెను (1 సమూ. 3:3; 4:3, 4). అయితే, ఈ పరిస్థితి ఫిలిష్తీయులు ఇశ్రాయేలీయుల సైన్యమునకు గొప్ప నాశనము చేసి వారిని ఓడించినప్పుడు (1 సమూ. 4:10, 11) మరియు వారి ప్రముఖ పట్టణాలలో ఒకటైన అష్డోదునకు తీసుకొని వచ్చినప్పుడు నాటకీయంగా మారెను (1 సమూ. 5:1).

49:10లో షిలోహులో యూదా వారసులు ఎవరు- దావీదు కుడా -ఎఫ్రాయిము లోని షిలోహు నుండి దేవుని ప్రజలను పాలించినట్లు ఎలాంటి సూచన లేదు కాని దీనిని రాజరికాన్ని సూచించునట్లు చూడడం బలహీనం. దీనికి విరుద్ధంగా, దావీదు 7½ సంవత్సరములు హెబ్రోనులో తాను మరియు తన మనుష్యులు యెరూషలేములో పట్టుబడక ముందు యూదా వంశముపై పరిపాలన చేసి మరియు దానిని ఇశ్రాయేలీయుల రాజ్యాలన్నిటికి రాజధానిగా చేసెను (2 సమూ. 5:1-5). అతడు యెరూషలేము యొద్ద సుమారు 32½ సంవత్సరములు పరిపాలన చేసెను.

3. "నివాళి అతని యొద్దకు వచ్చును." ఒక పురాతన యూదు midrash (వాక్య వివరణ) కొంతమంది మధ్యయుగ రబ్బీలను ప్రభావితము చేసి హెబ్రీ "షిలోహు" שִׁילֹה (*Shiloh*) ను దిద్ది שַׁי לֹה (*shay loh*)గా మార్చి, ఈ అనువాదమును ఇచ్చెను "నివాళి అతని యొద్దకు వచ్చునట్లు" (NJPSV).[27] ఇదే రకమైన అనువాదములు NEB మరియు NRSV లో కూడా కనబడును. ఈ దిద్దుబాటును అంగీకరిస్తే, ఈ వాక్యమునకు అర్థము నివాళి యూదా (వంశము) యొద్దకు తేబడును, అతని నుండి అది దావీదుకు మరియు చివరికి మెస్సీయ వద్దకు తేబడును.

"మెస్సీయ" యూదా వంశము నుండి ఒక గొప్ప రాజును సూచించడంవలన,[28] ఈ అనువాదము యూదులను మరియు క్రైస్తవులను ఒకే విధముగా నివేదించెను. ఈ రెండు గుంపులలో కొంతమంది ఒక రాజకీయ మెస్సీయను ఊహించి అతడు అన్యమత దేశాలను ఓడించి మరియు యెరూషలేములో దావీదు యొక్క సింహాసనము నుండి పాలించినప్పుడు నివాళి పొందును. అయితే, ఇలాంటి దృష్టాంతం రెండువేల సంవత్సరాల నుండి ఒక అల్ప చిత్రముగా నుండి అనేక యూదులచే మరియు క్రైస్తవులచే అనుమానించబడెను.

4. "దండము చెందిన వారి యొద్దకు అతడు వచ్చువరకు." 49:10 యొక్క ఇంతటి స్థితి మరియొక హెబ్రీ పాఠ్యములో Samaritan Pentateuch అనే ప్రకరణములో మరియు MTలో కనబడెను. "షిలోహు"కు *shay loh* కంటే, వారు שֶׁלֹּה (*shelloh*) అని, "అది ఎవరికైతే చెందునో" అని అర్థమిచ్చు, ఈ పఠనము:

“అది [దండము] చెందిన వారి యొద్దకు అతడు వచ్చువరకు.” NIV, NLT, మరియు JB కూడా ఇదే పదజాలము కలిగియుండెను. ఒక మృత సముద్రపు ప్రతి (4Q252) 49:10ని వివరిస్తూ ఒక pesher (అనువాదము)ను ఇచ్చును “రాజరిక [మెస్సీయనిక్ రాజ్యాధికారము] నిబంధన తన ప్రజలపై శాశ్వత తరములవరకు నుండును.”[29] యెహెజ్కేలు 21:27 ఇదే రకమైన పదబంధం కలిగి యుండును. ఆ ప్రవక్త రాజైన సిద్కియాతో దేవుని తరపున మాట్లాడుతూ తన తలపై నుండి కిరీటమును తీసివేసి “దాని స్వాస్థ్యకర్త వచ్చు వరకు అదియు నిలువదు, అప్పుడు నేను దానిని అతనికిచ్చెదను.”

49:8-12 యొక్క మొత్తము వాక్యమును చూస్తే, యాకోబు యూదా ఇతర వంశాలపై ఆధిపత్యం చేయడాన్ని అంచనా వేస్తున్నట్లు కనబడుతుంది. అయితే, వందల సంవత్సరముల తర్వాత అది స్పష్టమైనప్పటి వరకు కాదు కాని, కనానును జయించడానికి ఒక శక్తివంతమైన సింహము వలె, యూదా యొక్క వంశము దానిని నడిపించెను (న్యాయాధి. 1:1, 2). చాలా కాలము గడచిన తర్వాత, దావీదు యూదా వంశము నుండి లేపబడి, తాను ఇంకా చిన్న బాలునిగా ఉన్నప్పుడే సమూయేలుచే రాజుగా అభిషేకించబడెను (1 సమూ. 16:10-13). చాలా సంవత్సరాల తర్వాత, అతడు పండ్రెండు గోత్రములను కలిపి వారినుండి రాజ్యాధికార రాజదండమును దేవునిచె అబిషేకింపబడిన వాడిగా పొందెను (מָשִׁיחַ, *mashiach*[30]) (2 సమూ. 5:1-3). చివరికి, వారి పరిసర శత్రువులనందరిని ఓడించెను (2 సమూ. 8:1-18) మరియు “ప్రజలు అతనికి విధేయులై యుందురు” (49:10) అనే దాన్ని పొందెను. అప్పుడు దేవుడు ఆ మూలపురుషునికి ఇచ్చిన వాగ్దానము నిజరూపము దాల్చెను (13:14-17; 15:18-21; 26:3; 28:13; 35:12). ఈ యుద్ధముల తర్వాత, యూదా రాజరిక వంశము శాంతి మరియు సంపన్నతలతో ఆశీర్వదింపబడెను.

49:10లో యాకోబు యొక్క సూచన బహుశా మెస్సీయను సూచించునట్లే కనబడును. అయితే, “షిలోహు” అనే పేరు క్రీస్తుకు ఒక హోదాగా చూడకూడదు.

## అన్వయము

### అబ్రాహాము యొక్క వారసుల గమ్యానికి రూపమునిచ్చే ప్రవచణాత్మక దీవెనలు (అధ్యాయము 49)

యాకోబు తన యొక్క కుమారులకు దీవెనలను వారసత్వముగా ఇచ్చెను. పురాతన బైబిలు ప్రపంచములో, ఒక తండ్రి మరణమును సమీపించుచుండగా, తన కుమారులనందరిని పిలిచి వారిపై ఆశీర్వాదములు పలకడం చాలా ప్రాముఖ్యము. ఇది యాకోబుకు ప్రత్యేకముగా ముఖ్యమైనది. అబ్రాహాము మరియు ఇస్సాకు ద్వారా కనాను దేశమును శాశ్వతమైన స్వాస్థ్యముగా పొందటానికి తనకు తన

కుమారులకు ఒక దైవిక గమ్యము వుంది; మరియు వారు “భూమిమీద ఉన్న సమస్త కుటుంబములకు” ఒక ఆశీర్వాదము (12:2, 3; 13:15; 17:5-8; 26:3, 4; 28:13, 14). ఇది గొప్ప అధికారము మరియు హోదా కలిగిన బాధ్యత. ఇందువలనే కొన్ని దీవెనలు మంచి దీవెనలు మరియు కొన్ని ప్రతికూలముగా, శాపము వలె వున్నవి.

ఆ ఆశీర్వాదములు స్వాభావికముగా ప్రవచానాత్మకము మరియు వీలునామాగా కూడా ఉండెను; కాని దానికి యాకోబు యొక్క కుమారుల మరియు వారి వారసుల భౌతిక మరియు ఆత్మీయ భవిష్యత్తు ఎంపిక మరియు మార్పుకు అవకాశము లేకుండా ముందుగా అంచనా వేయబడినదని అర్థము కాదు. స్వేఛ్ఛ మరియు మానవ క్రియలు బైబిలు ప్రవచనాలను అర్థము చేసుకోవడానికి ముఖ్యమైన అంశములు. ఫలితములు ఎల్లప్పుడు ఆ దైవిక ప్రవచనములు ఎవరికి చెప్పబడ్డాయో వారి స్పందన యొక్క నియమముపై ఆధారపడి ఉండును.

యాకోబు తన ప్రతి కుమారునికి ఇచ్చిన దీవెనలో ప్రాధమికంగా షరతులు నియమములు వున్నవి. వారి వారసులు పండ్రెండు గోత్రములుగా మారి మరియు కొన్ని తరములు బానిసలుగా వున్న తరువాత ఐగుప్తును విడిచిపెట్టును (15:13, 16; నిర్గమ. 12:40, 41). అప్పుడు వారు కనానులో ప్రవేశించి మరియు వారి నిత్యమైన గృహము వలె నివసింతురు. వారు నైలునది ముఖద్వారమున తూర్పు అంచులలో చాలా కాలము నివసించడము వలన ఐగుప్తు దేవతలను ఆరాధించడం ప్రారంభించారు (యెహో. 24:14). ఇందువలన వారిలో కొద్దిమంది సీనాయి కొండ దిగువన పోతపోసిన బంగారు దూడను ఆరాధించెను (నిర్గమ. 32:4), దాని ఫలితము అ దినమున మూడు వేలమంది మరణించెను (నిర్గమ. 32:5-8, 25-28). బాలాకు ఆరాధన ప్రజలను విందు, మరింత ద్రాక్షారసము, మరియు పవిత్ర వేశ్యలతో లైంగిక సంబంధాలతో ప్రలోభపెడుతున్నవి. చాలామంది ఇశ్రాయేలీయులు, వారు కనానుకు ఇంకా వెళ్లకముందే, అలాంటి శోధనలచే బాధపెట్టబడిరి (సంఖ్యా. 25:1-9).

అబ్రాహాము యొక్క వారసులు దేవుడు ఎప్పుడూ కూడా కనానులో వారి స్వాస్థ్యమును అపాయంలో ఉంచడని ఆలోచించడడం ప్రారంభించారు. ఆ మూలపురుషునికి దేవుడు చేసిన ప్రతిజ్ఞలో కనానును వారికి “నిత్య స్వాస్థ్యముగా” (13:15; 17:8) ఇచ్చెదను అను దానిలో వారు సురక్షితముగా నుండిరి, మరియు వారు దానిని కాదనడానికి వీలులేని వాగ్దానముగా భావించారు. మోషే ఈ ప్రమాదకరమైన నమ్మకాన్ని తెలుసుకొని, అరణ్యములో ఒక ప్రసంగములో, ఆ ప్రజలను బలమైన నిబంధనలతో వారించెను:

> నీ దేవుడైన యెహోవా నీ పితరులైన అబ్రాహాము ఇస్సాకు యాకోబులతో చేసిన ప్రమాణమునుబట్టి [שָׁבַע, *shaba'*] నిన్ను ఆ దేశములో ప్రవేశపెట్టి, . . . యెహోవాను మరువకుండా జాగ్రత్తపడుము . . . మీరు ఇతర దేవతలను, అనగా

మీ చుట్టునున్న జనముల దేవతలను సేవింపకూడదు. నీ మధ్యను నీ దేవుడైన యెహోవా రోషముగల దేవుడు గనుక నీ దేవుడైన యెహోవా కోపాగ్ని ఒకవేళ నీమీద రగులుకొని దేశములో నుండకుండ నిన్ను నశింపజేయును (ద్వితీ. 6:10-15).

మోషే యొక్క హెచ్చరిక ప్రత్యక్షముగా మరియు బలవంతముగాను ఉండెను: ఇశ్రాయేలు దేవునికి నమ్మకముగా ఉండకపోతే, ఆ ప్రజలు ఆ దేశమును మాత్రమే కాకుండా, ఒక దేశముగా వారి ఉనికిని కూడా పోగుట్టుకొనును. దీని అర్థము ఏమిటంటే యాకోబుపై ఉంచబడిన ఆశీర్వాదములు మరియు ఆ దేశములో దేవుని ప్రజల యొక్క మనుగడ, దేవుడు దానిని శాశ్వతమైన స్వాస్థ్యముగా ఇస్తానని ఒక ప్రమాణముతో కూడిన ప్రతిజ్ఞ చేసినా అది షరతులతో కూడినది.[31]

కనానును జయించడం సులువుగా రాలేదు. యెరికో యొక్క గొప్ప విజయము వారిని మేల్కొల్పినా, ఇశ్రాయేలు శిబిరంలో పాపము కనుగొనబడెను. ఇది హాయివారి యెదుట ఓడిపోవుటకు దారితీసెను (యెహో. 7:1-12), మరియు పాపము ఇంకా ఇశ్రాయేలీయులను ఆటంకపరచెను. సంవత్సరముల తర్వాత, "యెహోషువ బహుదినములు గడచినా వృద్ధుడు" మరియు "అతివిస్తారమైన దేశము" స్వాధీనపరచుకొనుటకు ఇంకా మిగిలేవుంది (యెహో. 13:1), ఆ వృద్ధ నాయకుడు ఇశ్రాయేలీయులను వారి అన్య దేవతలను (యెహోషువా 24:14, 15) "తొలగద్రోయమని" వారికి విజ్ఞప్తి చేసెను. అయితే, వారు అలా చేయలేదు. యెహోషువ మరణించిన తర్వాత కూడా కనానీయులు ఇంకా అధిక సంఖ్యలో బలమైనదుర్గములను కనానులో కలిగియుండి, వారి అన్యమత ఆచారాలు ఆ ఇశ్రాయేలీయులను ప్రభావితము చేస్తూఉండెను (న్యాయాధి. 1:1).

న్యాయాధిపతుల కాలము ఇశ్రాయేలీయులకు ఘోరముగా నుండెను. కాలము వెంబడి కాలము, ఆ యూదు ప్రజలు దేవునినుండి దూరముగా పోయి మరియు "బయలును అష్తారోతును" ఆరాధించెను (న్యాయాధి. 2:13). దాని ఫలితంగా, యెహోవా వారిని దోపిడీదారులచే, ఘోరమైన నేరములు వారిపై మోపేలా చేసెను. సమూయేలు, ఆఖరి న్యాయాధిపతి, సౌలును ఇశ్రాయేలు యొక్క మొదటి రాజుగా అభిషేకించెను; కాని అతడి పరిపాలన ఆ దేశమును పాడుచేసెను. చివరికి, దావీదు పరిపాలనలో, ఇశ్రాయేలు వారి శత్రువులపై మరింత విజయమును అనుభవించెను. సొలొమోను, దావీదు యొక్క కుమారుడు మరియు వారసుడు, వాస్తవముగా యెరూషలేమును విదేశీ భార్యలతోను మరియు వారి దేవతల విగ్రహములతో నింపి నైతిక మరియు ఆత్మీయ విలువలను నాశనము చేసెను (1 రాజులు. 11:1-10). దేవుని కోపము సొలొమోను మీద వుండి మరియు ఆ రాజును, తన మరణము తర్వాత ఆ రాజ్యము రెండు భాగములుగా: తూర్పున ఇశ్రాయేలు రాజ్యముగా మరియు దక్షిణంగా యూదా రాజ్యముగా మారునని వారించెను.

ఒకసారి ఆ రాజ్యము రెండు భాగములైన తర్వాత, ఆ రెండు రాజ్యాలు క్రిందికి

చీలడం ప్రారంభమైనది. వారు వారి గుర్తింపును విదేశీ శక్తుల యొద్ద ఉంచుకోడానికి కష్టపడుతూ, వారి మధ్య అంతర్యుద్ధానికి సిద్ధపడి వారిని వారే బలహీనపరచుకొనెను. తూర్పున ఇశ్రాయేలు రాజ్యమును పరిపాలించిన ప్రతి రాజు విగ్రహారాధికుడు. ఆ ప్రజలు ఏలీయా, ఎలీషా, మరియు ఇతర ప్రవక్తల బోధలు వినుటకు తిరస్కరించి; వారి విగ్రహములను విడిచిపెట్టక మరియు దేవుని వైపు తిరుగలేదు. రెండు వందల సంవత్సరములు దేవునికి వ్యతిరేకముగా విగ్రహారాధనలోను మరియు తిరుబాటులోను వుండిన తర్వాత, క్రీ.పూ. 722లో తూర్పు రాజ్యము అష్షూరీయులచే ఆక్రమింపబడి మరియు నాశనము చేయబడిన తర్వాత, మరల తిరిగి లేవలెదు (2 రాజులు 18:9-12).

దక్షిణ యూదా రాజ్యము ముగింపు కూడా ఈ విధముగానే, 136 సంవత్సరములు క్రీ.పూ. 586 వరకు తూర్పు రాజ్యమును నుండి బయటపడెను. వారు ఇంత కాలము అలా ఉండడానికి కొద్ది మంది మంచి రాజులు, యెహోషాపాతు, హిజ్కియా, యోషీయా కారణము. యోషీయా మరణించిన తర్వాత, విగ్రహారాధికులైన రాజులు వారసులుగా యెరూషలేమును పాలించెను. ఆ మందిరము విగ్రహాలతోను మీరు అన్య దేవతల శిల్పములతోను నిండిపోయెను. దక్షిణ పట్టణ లోయలో, ఇశ్రాయేలీయులు వారి కుమారులను మరియు కుమార్తెలను దహించి మెలెకునకు మరియు బాలాకునకు నర బలులను అర్పించిరి (2 రాజులు 23:10; యిర్మీ. 19:4-6).

ఇలాంటి హత్యలు అత్యాచారాల మధ్యలో ఆరాధన పేరుతో, దేవుడు యిర్మీయాకు కుమ్మరి ఇంటికి వెళ్లి అతడు సారెపై కుండను తయారుచేయు విధమును చూడమని ఆదేశించెను (యిర్మీ. 18:1, 2). జిగటమన్ను విడిపోతే, ఆ జిగటమన్ను మరలా తీసుకొని కుమ్మరి తనకు యుక్తమైనట్టుగా మరలా చేసెను, అది ఆ కుమ్మరి యొక్క వేళ్ల నిపుణత కలిగిన పనిని ఆపుతూ మరియు పనికిరాని పాత్రగా గట్టిగా మారితే, ఆ కుమ్మరి తన గూర్చి అనుకున్న ప్రణాళికను బట్టి పరిపూర్ణముగా పనిచేయలేదు (యిర్మీ. 18:3, 4). ఇశ్రాయేలు దేవుని చేతిలో జిగటమన్నువలె నుండెను. ప్రజలు ఆయన చిత్తమునకు అవిధేయులుగా వున్నా, యెహోవా వారిని ఘనమైన పాత్రలుగా చేసి తన నీతిని మరియు పరిశుద్ధతను అన్య ప్రపంచానికి ప్రదర్శించేదుకు ప్రయత్నిస్తూనే ఉండెను. వారు దేవుని యొక్క కృషిని వారు మారుమనస్సు పొంది మరియు విలువలులేని విగ్రాహారాధన మరియు అనైతికత నుండి వారిని వారు విడిపించుకొనుటకు అడ్డుకొని, మిగిలిన ఒకే విషయము కుమ్మరి పాడయిన ఒక పాత్రను విరుగగొట్టి తిరిగి చేయలేనట్లు దావీదు రాజ్యమును నాశనము చేయడం (యిర్మీ. 18:3-12; 19:10, 11). ఇది ఖచ్చితంగా జరిగెను: బబులోనీయులను ఒక పరికరముగా యెహోవా వారిని వాడుకొని దావీదు రాజ్యములో వున్న అవశేషములను నాశనము చేసి, మరియు బబులోను యొక్క నిర్బంధములోనికి డెబ్బది సంవత్సరములు కొనిపోబడిరి (2 దిన. 36:21; దాని. 9:2).

అబ్రాహాము, ఇస్సాకు మరియు యాకోబులకు ఇవ్వబడిన వాగ్దానములు, మరియు యాకోబు తన కుమారులకిచ్చిన ఆశీర్వాదములు అనునవి ముందుగానే ఏర్పరచబడిన సంఘటనల ఖచ్చిత ప్రవచనములు కావని ఇశ్రాయేలు యొక్క చరిత్ర మనకు వెల్లడిచేస్తుంది. బదులుగా, ఇశ్రాయేలు యొక్క సమర్థవంతమైన భవిష్యత్తుకు అవి కేవలం క్లుప్తమైన, షరతులతో కూడిన మరియు పాక్షికమైన సంఘటనల వరుసగా మాత్రమే కనబడుతున్నాయి. యాకోబు మాటలలో, కనాను దేశములో పండ్రెండు గోత్రముల సాధారణ లక్షణములను మనము చూడగలము: వారు ఎక్కడ జీవిస్తారు, వారి జీవితము యొక్క నాణ్యత, మరియు వారిలో కొందరు ఎలా తమ జీవనాన్ని సాగిస్తారు అనే విషయాలు చూడగలం. ఆయన చేసిన ఆ వ్యాఖ్యలు ఆ గోత్రముల ఆత్మీయ భవిష్యత్తును ముందుగానే నిర్ణయించేవిగా లేవు. కేవలం భౌతికపరమైన కొన్ని విషయాలు మాత్రమే నెరవేర్చబడ్డాయి. వాటిలో కొన్ని: (1) రూబేనుకు బదులుగా, ఎఫ్రాయీము మరియు మనష్షేలు భూమిని పొందుకున్నారు గనుక యోసేపు రెండింతల భూమిని కైవసం చేసుకున్నాడు. (2) లేవీ యొక్క సంతానము పండ్రెండు గోత్రముల వారితో కూడా కొన్ని పట్టణములను పొందుకొనియుండగా, షిమ్యోను యొక్క సంతానము వారు మాత్రము యూదా ప్రదేశములోనే చెదరిపోయారు. (3) యూదా యొక్క సంతానము అతిప్రాముఖ్యమైన సంతానముగా అవతరించి, ఇశ్రాయేలులోని పండ్రెండు గోత్రముల వారిపైన తన నాయకత్వమును తెలుపు ఆ రాజదండమును మరియు నాయకత్వపు కట్టను కలిగియుండే రాజును (దావీదును) అందించింది. యెరూషలేము యొక్క విషాదకరమైన వినాశనము అనునది హెబ్రీ పదమైన *'olam* ("నిరంతరము") అనే పదమునకు అర్థము నిజానికి "తరతరములు-నిలుచునది" అనియు; మరియు ఆ "తరము" క్రీ.పూ. 586లో ముగిసినది అనియు స్పష్టంగా బయలుపరుస్తుంది.

యూదా రాజ్యము నాశానమయ్యింది మరియు వాగ్దాన దేశమును కోల్పోయారు అంటే దేవుని వాగ్దానములు విఫలమయ్యాయి అని అర్థం కాదు. అసలు ఈ రాజ్యము అనునదే పరిమితమైన రాజకీయ మరియు సైనిక వ్యవస్థ. *'olam* ను పదమునకు సరికాని వివరణలు ఎన్ని ఇచ్చినప్పటికీ కూడా, రాజ్యము అనునది నిరంతరమూ ఉండుటకు ఇయ్యబడినదైతే మాత్రము కాదు. పితరులకు దేవునిచ్చిన ప్రధానమైన ఆజ్ఞ ఏమంటే భూమిలోని కుటుంబములన్నిటికీ దేవుని ఆశీర్వాదములను అందించే ఒక కాలువలాగా ఉండమని. దీన్ని చేయుటకు ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఐహికపరమైన రాజ్యస్థాపన అవసరం లేదు. అటువంటి ఒక ఉద్దేశము సైనిక బలగముతో, లక్షల కొలదీ ప్రాణనష్టంతోనే సాధ్యమయ్యేది. రోమా చరిత్రకారుడైన టాసిటస్ కైసరు ద్వారా రోమా చేసిన యుద్ధాలను గూర్చి ప్రస్తావిస్తూ, "వారు [ప్రపంచమును] ఒక అరణ్యముగా చేసి దానిని 'సమాధానము'"[32] (*pax Romana,* లేదా "రోమా శాంతి") అని అంటారు" అని వ్యాఖ్యానించాడు. వారికున్న సైనిక బలమంతటితో మరియు అనేకానేక రక్తపు యుద్ధములతో, కైసరులు ఈ

భూమియొక్క ఒక చిన్న ప్రదేశమును, వారి సామ్రాజ్యము పడిపోవడం ప్రారంభించి తుదకు క్రీ.శ. 476లో పూర్తిగా నాశనమయ్యేంత వరకు, కొన్ని శతాబ్దాలు మాత్రమే యేలగలిగారు.

ఒక ప్రపంచశ్రేణి రాజ్యమును స్థాపించుటకు గాను ప్రపంచంలోని అన్ని సైన్యములను ఓడించగల మనిషి ఎవరూ లేరు, మరియు ఈ రీతిలో దేవుడు ఎప్పుడు అధికారాన్ని ప్రయోగించాడు. కేవలము ఈ విధమైన ఒక రాజరికాన్ని మరియు రాజ్యాన్నే అంగీకరించుటకు యేసు తిరస్కరించాడు (యోహాను 6:15; 18:36). మృతులలో నుండి ఆయన లాజరును లేపిన తరువాత, ఒక గొప్ప అద్భుతకార్యము జరిగినది అని యూదా నాయకులు ఒప్పుకొనకుండా ఉండలేకపోయారు (యోహాను 11:39-44). యేసు రోమాకు వ్యతిరేకంగా ఒక విప్లవాన్ని రేపుతాడు అని నిశ్చయించేసుకున్నారు; ఈయనను ఒక గొప్ప హానిగా తలంచారు గనుక, సాధ్యమైనంత త్వరగా ఈయనను చంపాలని వారు ధృడసంకల్పంతో ఉన్నారు (యోహాను 11:45-53).

యేసు యెరూషలేములోనికి ప్రవేశించుచుండగా ఆయనను ఎదుర్కొనుటకు వెళ్లిన యూదా ప్రజలు ఆయనను రాజు అగుటకు కొంత క్రియను చేయవలసినదిగా కోరారు. ఉత్సాహకరమైన అరుపులతో వారు “జయము, ప్రభువు పేరట వచ్చుచున్న ఇశ్రాయేలు రాజు స్తుతింపబడునుగాక” అని కేకలు వేసిరి (యోహాను 12:13). “హోసన్నా” అనేది హెబ్రీ పదము, దీని అర్థము “రక్షించు” అని (కీర్తన. 118:25), మరియు యూదులు ప్రధానమైన తమ అన్ని పండుగలలో ఆలపించే “గొప్ప హల్లేల్”లో ఇది భాగము (కీర్తన. 113-118). యెరూషలేములోని ప్రజలు రక్షణ కొరకు కేకలు వేసినప్పుడు, రోమాకు వ్యతిరేకంగా ఆయుధములను తీసికొని పాలస్తీనా నుండి పిలాతును మరియు రోమీయులను త్రోలివేయుటకుగాను ఒక రాజకీయమైన, సైనిక మెస్సీయ కొరకు వారు అడుగుతున్నారు. పెరయ మరియు గలిలయ ప్రాంతములమీద రోమా రాజులలో తొత్తుగా పని చేస్తున్న హేరోదు అంతిపాను తొలగించవలసినదిగా వారు ఎదురుచూచారు. అయినను, యేసు యెరూషలేమునకు యుద్ధగుఱ్ఱము మీద కాక, భారములను భరించే శాంతియుతమైన జంతువగు గాడిదపై స్వారీ చేసుకుంటూ వెళ్లాడు (యోహాను 12:14, 15; జెకర్యా 9:9). సైన్యమునకు చెందిన ఒక సైనిక అధికారిగా చంపుటకును మరియు నాశనము చేయుటకును ఆయన రాలేదు, కాని సమాధాన అధిపతిగా వచ్చాడు. ఆయన ద్వారా, “యుద్ధపు విల్లు లేకుండా” ఉంటుంది; ఎందుకంటే ఆయన “సమాధాన వార్తను అన్యజనులకు (גּוֹיִם, *goyim*, అన్యజనులు) తెలియజేయును” (జెకర్యా 9:10).

యూదా ప్రజల చరిత్ర అంతయు “దేవుడు నిశ్చయించిన సంకల్పము”లో ఒక్క సంఘటనకు దారితీసింది (అపో. 2:23): అదే యేసు యొక్క సిలువ మరణము. యేసుకు కూడా, ఆ సమయములో, ఒక అవకాశం ఉంది; కాని “నీ చిత్తమే సిద్ధించు గాక” అని ఆయన ప్రార్థించాడు (మత్తయి 26:42; 26:39, 44 చూడండి).

భూలోకసంబంధమైన మూడు కారణాలు యేసు యొక్క మరణమునకు దారితీసాయి: యూదా నాయకులు కొన్ని రాజకీయ మరియు మతసంబంధమైన కారణాల వల్ల ఆయనకు భయపడ్డారు మరియు ఆయనను వ్యతిరేకించారు. కొంతమంది అయితే యేసును గూర్చి కొంత సందిగ్ధతలో ఉన్నారు, కాబట్టి వారు యూదా నాయకులచే బరబ్బాను విడుదల చేసి యేసును సిలువ వేయమని కేకలు వేయుటకు ఉసిగొల్పబడ్డారు. కైసరును ఎదిరిస్తున్న ఒక భయంకరమైన విప్లవకారుని ఆయన వదిలేస్తున్నాడు అని చెప్పి యూదులు రోమా పట్టణమునకు ఒక రాయబారాన్ని పంపుతారేమోనని పిలాతు భయపడ్డాడు (యోహాను 19:12). ఈ కారణములన్నియు దుష్టులైన మనుష్యులు వీటిని జరిగించుటకు పూనుకున్నప్పటికీ, దైవసంకల్పమునకు అనుగుణ్యంగా ఇవి జరిగాయి.

క్రూరులైన శత్రువుల చేతిలో విషాదకరమైన మరణమునకు తన్నుతాను అప్పగించుకొనుట ద్వారా క్రీస్తు లోకపాపముల పరిహారార్థమై (యోహాను 1:29; 1 పేతురు 2:24) బలిగావించబడిన శ్రమననుభవించే దేవుని గొఱ్ఱెపిల్లగా (యెషయా 53:5, 6, 10, 11) పాత్రను పోషించాడు. మృతులలో నుండి “దేవుడాయనను లేపిన” తరువాత (అపొ. 2:24), ఆయన పరలోకపు మేఘములతో (అపొ. 1:9-11) ఆ “మహా వృద్ధుని” (దేవుని) దగ్గరకు మరియు ఆయన పరలోక సింహాసనమునకు (దానియేలు 7:9, 10, 13) వెళ్లాడు. అక్కడ ఆయన శాశ్వతమైన రాజ్యముపై అధికారమును పొందాడు, ఈ రాజ్యము ఉండినది – మరియు ఇప్పుడు కూడా – “భూమి యొక్క సకల వంశముల”తో కూడినదిగా ఉంది (12:3; మత్తయి 28:18, 19; మార్కు 16:15, 16; అపొ. 2:38, 39 చూడండి).

సాదృశ్యకంగా, దేవుడు తన ప్రవచనమును అనుసరించి యేసును దావీదు సింహాసనముపైన తన కుడి పార్శ్వమున కూర్చుండబెట్టియున్నాడు (49:10; అపొ. 2:29-36). “భూమియొక్క సకల వంశములకు” ఆశీర్వాదములను తెచ్చే (12:3) ఒక శాశ్వతమైన ఆత్మీయ రాజ్యమునకు (కొలస్సీ. 1:12-14; హెబ్రీ. 12:28) పైన ఒక ప్రభువుగా (సార్వభౌమ నాయకునిగా) మరియు క్రీస్తుగా (మెస్సీయగా) తన ఏలుబాటును ఆయనిప్పుడు ప్రారంభించాడు. దావీదు మరియు తన సంతానమును కలిగియున్న యూదా గోత్రము యేసు క్రీస్తును ఈ లోకములోనికి తెచ్చింది (మత్తయి 1:1-17). దేవుడు అబ్రాహామునకు ఇచ్చిన వాగ్దానమును, అనగా “ఆయన సంతానము” ద్వారా భూమియొక్క సకల వంశములు ఆశీర్వదించబడతాయి (గలతీ 3:16, 26-29) అని పలికిన ఆత్మీయమైన వాగ్దానమును, “కాలము సంపూర్ణమైనప్పుడు” (గలతీ 4:4, 5) నెరవేర్చాడు. ఈ గొప్ప ఆశీర్వాదము క్రీస్తు ద్వారా ఆయనకు విధేయులుగా ఉండుటకు ఇష్టపడేవారందరిపై వస్తుంది.

## ఆశీర్వాదములను ముందుకు అందించడం (అధ్యాయము 49)

ఈనాటి దేవుని ప్రజలు యేసుక్రీస్తు ద్వారా అబ్రాహాము యొక్క ఆత్మీయ వారసులు. కాగా, మనము మన సంతానమువారికిని మరియు ప్రజలందరికినీ ఆశీర్వాదముగా ఉండాలి. సాధారణంగా, పాశ్చాత్య దేశాలలో ప్రజలు యాకోబు అందించినట్లుగా తమ తరువాతివారికి అందించరు: ఆయన తన ఆశీర్వాదాన్ని తన కుమారులకు మాత్రమే పరిమితం చేశాడు (మరియు కుమారులుగా ఆయన దత్తతగా తీసుకున్న తన కుమారుల కుమారులకు కూడా). నియమంగా, ప్రాచీన పశ్చిమ ఆసియాలో భౌతికపరమైన ఆశీర్వాదాలు ఈ విధంగానే సంక్రమిస్తూండేవి. కుమార్తెలు ఆశీర్వాదాలు లేకుండా విడువబడేవారు కారు, కాని వారికి ఆశీర్వాదములు తమ తమ భర్తల ద్వారా సంక్రమిచేవి.[33] ఈనాడు, తల్లిదండ్రులు తమ వీలునామాను వ్రాసేటప్పుడు, లింగభేదము లేకుండా ఆస్తులతో, వస్తువులతో మరియు ఆర్థికమైన వస్తువులతో తమ బిడ్డలనందరినీ ఆశీర్వదించడం చూడగలం.

*అబ్రాహాము ద్వారా అందించబడిన ఆశీర్వాదము.* దేవుడు అబ్రాహామును పిలిచినప్పుడు, ఆయన ఆశీర్వదిస్తానాని వాగ్దానము చేసి మరియు "ఆశీర్వాదకరము"గా ఉండమని (12:2) ఆయనకు ఆజ్ఞాపించాడు.[34] ఆయన యొక్క ఆశీర్వాదములు "భూమి యొక్క సకల వంశములకు" వ్యాపించవలసినవిగా ఉన్నాయి (12:3). ధనవంతుడైన ఈ పితరుని దగ్గర కూడా ప్రాచీన పశ్చిమ ఆసియాలో ఉన్న అందరితో పంచుకొనుటకు తగినన్ని భౌతికపరమైన ఆశీర్వాదములను లేవు. దేవుని ఆజ్ఞలో ఉన్న ఆలోచన ఏమంటే, విశ్వాసము ద్వారా నడచే వ్యక్తిగా, ఇతరుల క్షేమమును గూర్చిన శ్రద్ధతో అబ్రాహాము ఒక దైవికమైన మాదిరిని ఉంచాలని. అవసరతలో ఉన్నవారికి ఆయన దాతృత్వమును చూపవలసినవాడిగా ఉన్నాడు.

అబ్రాహాము ఎప్పుడూ కూడా తన పిలుపునకు తగిన జీవితమును జీవించలేదు. శారాతో తనకున్న సంబంధమును గూర్చి ఆయన అబద్ధమాడినప్పుడు, ఐగుప్తు దేశములో ఫరో యొక్క కుటుంబముపై ఆశీర్వాదములకు బదులుగా తెగుళ్లను రప్పించాడు (12:14-20). అయినప్పటికీ, ఆ అనుభవము నుండి ఆయన విలువైన ఒక పాఠమును నేర్చుకొన్నాడు.

ఆశీర్వాదముగా ఉండుట కొరకైన మరొక అవకాశము కొరకు ఈ పితరుడు ఎక్కువ కాలము కనిపెట్టుకొని ఉండవలసిన అవసరం లేదు. మెసొపొతమియా నుండి నలుగురు రాజుల రూపమున అపాయము తన తీరము దగ్గరకు వచ్చింది. వారు యొర్దాను లోయలోని కనానుకు ఆగ్నేయ దిక్కున ఉన్న ప్రాంతముపై వారు దండెత్తి, పట్టణము వెంబడి పట్టణమును ఓడించి దోచుకున్నారు. మెసొపొతమియాకు చెందినవారు లోతును, అతని కుటుంబమును మరియు సొదొమ గొమొఱ్ఱా ప్రజలను పట్టుకున్నారని అబ్రాహాము విన్నప్పుడు, పితరుడు తనకు చెందిన 318 సొంత మనుష్యులతో – అంటే తన ఇంటిలో పుట్టి

ఆయుధములను ధరించగల దాసులతో – మరియు తన అమ్మోరీయుల మిత్రపక్షముతో కలిసి వారిని తరిమాడు. ఈ సంయుక్త బలగాలు దోపిడీదారులను తీసికొని వారిని బందీలుగా, మరియు వారితో పాటు లోతును అతని కుటుంబమును మరియు వారికి కలిగినదంతటిని తిరిగి తీసుకొచ్చారు (14:14-16).

ఆ చెరపట్టబడినవారు బందీలుగా వారు చేయబడిన చోటైన యొర్దాను లోయ ప్రాంతమునకు వచ్చినప్పుడు షాలేముకు రాజును మరియు సర్వోన్నతుడైన దేవునికి యాజకుడునైన[35] మెల్కీసెదెకు తిరిగివస్తున్న వారు తమ అలసటనుండి కొంచెం విశ్రాంతి పొందులాగున వారికి రొట్టెయు ద్రాక్షారసమును తెచ్చాడు. అప్పుడు ఆయన అబ్రాహామును దీవించాడు ఎందుకంటే ఆయన మరియు ఆయని మనుష్యులు ఆశీర్వాదకారణముగా ఉన్నారు. వారు లోతును మరియు అతని కుటుంబమును మాత్రమే రక్షించుట కొరకు కాక సొదొమ మరియు గొమొఱ్ఱ ప్రజలందరినీ, అంటే పితరుని పట్ల వారి జీవనశైలి ఎంతటి అసహ్యంగా ఉన్నప్పటికీ, కూడా రక్షించుట కొరకు తమ ప్రాణములను ఫణముగా పెట్టారు (18:16–19:29).

ఆ విదేశీ దోపిడీదారుల నుండి వీరు పొందిన దానిలో పదియవ వంతును అబ్రాహాము దేవుని యొక్క ఈ మనుషునికి ఇచ్చాడు (14:17-20). సొదొమ రాజు తనకు అందించిన లాభదాయకమైన కొన్ని వస్తువులను ఈయన సహితము అంగీకరించలేదు. ఈ యుద్ధములో వచ్చిన దోపిడీసొమ్ములో ఆయనకు కావలసినది ఏదీ లేదు, ఎందుకంటే అప్పటికే ఆయన సంపన్నుడైన వ్యక్తి. ఇంకా, ఈ అన్యరాజు అబ్రాహామును ధనికునిగా చేశాడు అని ఆ రాజు తన గూర్చి చెప్పుకోవడం అబ్రాహాముకు ఇష్టం లేదు. ఆయన ఆశించిందల్లా ఆకలితో అల్లాడుతున్న తన సైనికులు తిన్న ఆహారం మాత్రమే. అయినప్పటికీ, దోపిడీసొమ్ములో వచ్చిన మొత్తము భాగాన్ని మెసొపొతమియా సైన్యంపై గొప్ప విజయాన్ని పొందుటకు సహకరించిన తన అమ్మోరీయుల మిత్రపక్షానికి ఇవ్వాలని చెప్పుట ద్వారా మరలా ఆయన ఇతరులను ఆశీర్వదించాడు (14:21-24).

*యేసు ద్వారా అందించబడిన ఆశీర్వాదము.* "మంచి"వారుగా పిలువబడే వ్యక్తులలో ఉండే లక్షణములు ఏవనగా యేసు తన దైనందిన జీవితాలలో వెల్లడిచేసిన ఆ లక్షణాలే. ఆయన పరలోకమునకు ఆరోహణమయ్యినప్పుడు తన అపొస్తలులలతో విడుచుటకు ఆయనకు భౌతికమైన వస్తువుగాని లేదా వారసత్వము గాని ఏమి లేవు. వారికి ఆయనిచ్చిన ఒకే వారసత్వము పరిశుద్ధాత్మ దేవుడు (యోహాను 14:16-18, 26; 15:26, 27; 16:7-14). ఆత్మ ద్వారా, ఆయన యొక్క ఆత్మీయ ఆశీర్వాదముల సమృద్ధిని మనము పొంది తన రూపములోనికి రూపాంతరము చేయబడగలము (అపొ. 2:38; 2 కొరింథీ. 3:17, 18; గలతీ. 4:6; ఎఫెసీ. 1:3). ఈ భూమిపై మన జీవితములో మన స్వాస్థ్యమును ఎప్పుడు ఆనందించగలము అంటే "ఆత్మ ఫలము"ను, అనగా "ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వీకము, ఆశానిగ్రహము" (గలతీ. 5:22, 23).

యేసు యొక్క ప్రధానమైన పరిచర్య నశించుచున్న దానిని వెదకి రక్షించుట, కాని ఈ పనిని ఆయన తరచూ నలిగినవారిని ప్రోత్సాహించుట ద్వారా చేశాడు. ఒక సందర్భంలో, యేసు యెషయా ప్రవక్త మాటలను ప్రస్తావిస్తూ తన పరిచర్యను గూర్చి ఈ విధంగా మాట్లాడుతున్నాడు: "నలిగిన రెల్లును విరువడు మకమకలాడుచున్న అవిసెనారను ఆర్పడు" (మత్తయి 12:20; NIV; యెషయా 42:3 చూడండి). విరిగి దుమ్ములో కూర్చబడిన ఒక రెల్లు నిరీక్షణ లేకుండానే చనిపోతుంది. యేసు పాపులను నలుగగొట్టుటకు రాలేదు, కాని నూతన జీవితము కొరకు వారిని మృదువుగా లేపుటకు ఆయన వచ్చాడు.

అవిసెనార విషయంలో కూడా ఇదే వర్తిస్తుంది. దానిని సునాయాసంగానే ఆర్పవచ్చు; కాని, ఒకవేళ దానిని ఎవరైనా మృదువుగా ఊదితే, ఆ జ్వాల కొంచెం పునరుజ్జీవింపబడుతుంది. పరిసయ్యులు ధర్మశాస్త్రమును కఠినముగా విశదపరచుటవలన ప్రజల మనస్సులలో ఉన్న అగ్ని ఆర్పివేయబడుతుంది. దేవుని సేవించుటకుగాను వారిని ప్రోత్సాహించుటకు బదులు, ఈ మతనాయకులు చాలా కఠినముగాను మరియు క్రూరముగాను ఉన్నారు. వారి ఆచారములను తప్పిన ప్రతివారిని గద్దించేవారు, అనగా యేసు ఊచ చేయిగలవానిని విశ్రాంతి దినమున స్వస్థపరచినప్పుడు వారు మాట్లాడినట్లుగా (మత్తయి 12:9-14). కఠినముగా వాక్యమును వివరించే ఈ వ్యాఖ్యాతలకు విరుద్ధంగా, తన శిష్యులు నిరీక్షణ అవసరమయిన వారిని ప్రేమించేవారిగా, కనికరముకలవారిగా, విధేయులుగా, కరుణచూపేవారిగా, దయను చూపేవారిగా మరియు ప్రోత్సాహించేవారిగా ఉండాలని యేసు ఆశించాడు. యేసు తాను పరిచారముచేసిన వారి మధ్యలో ఈలాటి లక్షణాలను చూపగలిగాడు. పరిసయ్యులు ఈ సగటు మనుష్యులను పాపులుగా పరిగణించియుండగా (మత్తయి 9:9-13), తన భూలోక పరిచర్యలో యేసు ఇటువంటి ప్రజలను ఆశీర్వదించి (మత్తయి 5:1-10), ప్రోత్సాహించి, మరియు స్వస్థపరచాడు (మత్తయి 4:23; 12:9-13; 25:34-40).

*క్రైస్తవులచే అందించబడిన ఆశీర్వాదము.* అవసరతలో ఉన్న విధవలకు (అపొ. 6:1-6) వారి ఆహారమును మరియు వస్తువులను పంచిపెట్టుట ద్వారా (అపొ. 2:43-47) ఆదిమ కాలపు సంఘము యేసు యొక్క లక్షణములను ప్రచురపరచుటకు గాను ప్రసిద్ధిచెందారు. ఈ విషయంలో ప్రఖ్యాతిగాంచిన ఒక వ్యక్తి లేవీయుడైన యోసేపు, ఈయన తనకున్న భూమిలో ఒక భాగాన్ని అమ్మి ఆ ధనమును అపొస్తలులకిచ్చి అవసరతలో ఉన్నవారికి సహాయపడ్డాడు. ఆయనకు ఒక "బర్నబా" అనే క్రొత్త పేరు కూడా ఇవ్వబడింది, దీనికి అర్థము "హెచ్చరిక పుత్రుడు" (అపొ. 4:36, 37).

అంతియొకయలో ఉన్న గ్రీకులు "ప్రభువును విశ్వసించి" మరియు "ఆయన తట్టు తిరిగారని" యెరూషలేములో ఉన్న సహోదరులు తెలుసుకున్నప్పుడు, వారు బర్నబాను అక్కడకు పంపారు. అక్కడ ఆయన ప్రభువునందు వారు స్థిరులుగా ఉండవలెనని "వారిని ప్రోత్సహిస్తూ సంతోషిస్తూ" ఉన్నాడు, ఎందుకంటే "అతడు

పరిశుద్ధాత్మతోను మరియు విశ్వాసముతోను నిండుకొనిన సత్పురుషుడు" (అపొ. 11:21-24). ఈ వివరణ బర్నబాకు గొప్ప గౌరవాన్ని ఆరోపిస్తుంది. నూతనమైన యూదా/గ్రీకు ప్రజలు విశ్వాసములో పరిణతి చెందుతున్న కొలదీ సంఘములో "సమాధానమను బంధముచేత ఆత్మ కలిగించే ఐక్యత"ను కాపాడుకొనవలెనని (ఎఫెసీ. 4:3) వారికి హెచ్చరిక చేయుటకుగాను కావలసిన ఆత్మ సంబంధమైన లక్షణములను ఈ వివరణ కలిగించింది.

యేసు నుండి క్రైస్తవులు ఎటువంటి భౌతికపరమైన వారసత్వమును పొందుకొనుటలేదు. తన పితరులకు (అబ్రాహాము, ఇస్సాకు, మరియు యాకోబు) వాగ్దానము చేసినట్లుగా, తనను వెంబడించువారికి ఆయన ఎటువంటి ఆశీర్వాదములను వాగ్దానము చేయుట లేదు. వీటికి బదులుగా ఆయన మనకు ఒక నూతన విధమైన సమాధానమును, హోదాను, మరియు ఆత్మీయ ఆశీర్వాదములను వాగ్దానము చేస్తున్నాడు. యేసు "మేలు చేయుచు, అపవాదిచేత పీడింపబడిన వారినందరిని స్వస్థతపరచుచు సంచరించుచుండెను" (అపొ. 10:38). అబ్రాహాము ఇతరులకు "ఆశీర్వాదము"గా ఉండవలెను అని దేవుడు ఆజ్ఞాపించినప్పుడు దేవుడు ఏమైతే ఆలోచన కలిగియున్నాడో అదే ఆలోచనను తన జీవితము అంతా ఉదాహరించింది, మరియు మనము కూడా ఇదేవిధంగా ఉండవలసియున్నాము. దేవుని ప్రజలముగా మనము అన్యాయముగా ద్వేషింపబడి, అవమానింపబడి, మరియు హింసింపబడినప్పుడు యేసు చేసినట్లుగానే మనము కూడా చేయాలి. మనము కూడా అదే విధంగా వారిపై ప్రతీకారము తీర్చుకొనకుండా, వారిని "దీవించవలసినవారముగా" ఉన్నాము (1 పేతురు 3:9).

పితరుల యొక్క భౌతికమైన మరియు ఆత్మీయమైన సంతానము ద్వారా దేవుడు "భూమి యొక్క సకల వంశములను" దీవించవలెనని మరియు ఇది ఆఖరుకు క్రీస్తు యొక్క రాకతో ముడిపడి ఉంటుందని దేవుడు ఆలోచన కలిగియున్నాడు (12:2, 3; గలతీ. 3:14, 16, 26-29). క్రైస్తవులముగా మనకున్న స్వాస్థ్యమును బట్టి మనము ఆనందించవచ్చు (1 పేతురు 4:12-16).

## పాపము వలన అనర్హులుగా చేయబడిన నాయకులు (49:3-7)

పాపపూరితమైన కార్యములు ప్రజలను నాయకత్వపు స్థానముల నుండి అనర్హులుగా చేయగలవు (49:3-7). ఆ శిక్షను మనము యాకోబు తన కుమారులకు ఇచ్చిన ఆశీర్వాదములలో చూడగలము.

పితరుల యొక్క ప్రపంచంలో ఆశీర్వాదములను అందించడం అనేది చాలా గొప్ప విషయం, కాని జ్యేష్ఠత్వపు హక్కును లేదా మరణపడక ఆశీర్వాదమును పొందుకోవడం అనేది యాదృచ్ఛికం కాదు. లేదా ఈ మరణపడక ఆశీర్వాదములు ఎప్పుడూ కూడా అనుకూలంగానే ఉండేవి కూడా కావు. తండ్రి తన సంతానమునకు

ఆస్తిని, సమృద్ధిని, మరియు కుటుంబ నాయకత్వాన్ని అప్పగించగలిగిన వాడైనప్పటికి, అయన ప్రతికూల ఆశీర్వాదములు (శాపములు) అంటే తన కుమారులు చేసిన చెడ్డ కార్యములకు వారు చెల్లించవలసిన పరిహారమును తెలిపే మాటలను కూడా ఆయన పలుకగలడు. ఒక విధంగా, ఈ ఆశీర్వచనములు అనేవి ప్రవచనములుగా ఉండి వాటిని స్వీకరించేవారి జీవితకాలములో మరియు/లేదా వారి సంతానము యొక్క భవిష్యత్తులో అవి కార్యరూపము దాల్చుతాయి.

మొదటి ప్రధానమైన ఆశీర్వాదము సాధారణంగా జ్యేష్ఠునికి జ్యేష్ఠత్వపు హక్కుగా సంక్రమించి, ఆయనకు స్థిరాస్తిలోను మరియు చరాస్థిలోను ఆయనకు మరియు ఆయన సంతానము వారికి రెండింతలుగా వచ్చేవి. ఈ విషయంలో యాకోబు రూబేనును దాటిపోవాలని అనుకున్నాడు. అనుకూలమైన ఆశీర్వాదమునకు బదులుగా, బిల్హాతో ఆయన వావిమరచి ప్రవర్తించినందుకుగాను శాపార్థమైన వచనాన్ని పలికాడు (35:22; 49:3, 4). కాబట్టి, రూబేనుకాని ఆయన గోత్రముకాని యాకోబు యొక్క భూమిలోనూ ఇతర ఆస్తులలోను రెండింతల భాగాన్ని పొందుకోలేకపోయారు (1 దిన. 5:1). దీనికి బదులు, ఈ రెండింతల భాగము యోసేపు మరియు తన కుమారులైన ఎఫ్రాయీము మరియు మనష్షేల ద్వారా స్వీకరించబడింది (48:15-22; 49:22-26).

ఇదేవిధమైన శాపనార్థవచనాలను యాకోబు తన రెండవ మరియు మూడవ కుమారులైన షిమ్యోను మరియు లేవీలకు కూడా ఇచ్చాడు, ఎందుకంటే షెకెములో వారు మారణహోమాన్ని సృష్టించారు గనుక (34:24-31; 49:5-7). వారి కుటుంబాలు కనాను దేశములో కనీసం భూమిని కూడా పొందుకోలేదు; కాని, వారు ఇశ్రాయేలు ప్రజలలో చెదరిపోయారు (49:5-7). షిమ్యోను యొక్క సంతానము వారు యూదాకు కేటాయింపబడిన సరిహద్దులలో స్థిరపడి, క్రమంగా వారు తమ గోత్రము యొక్క స్వంత గుర్తింపును కూడా కోల్పోయారు (యెహోషువ 19:9). లేవీయులు పండ్రెండు గోత్రముల వారిలో చెదిరిపోయి, కనాను దేశములో ఉన్న నలుబది ఎనిమిది యాజక పట్టణములలో జీవించారు (యెహోషువ 21:41).

తన ప్రథమ ముగ్గురు కుమారులలో ఒక్కరికి కూడా జ్యేష్ఠునికి ఇవ్వవలసిన ఆశీర్వాదములను ఇచ్చుటకు తిరస్కరించుటద్వారా, హేబెలు అను తన సహోదరుని చంపినందువల్ల కయీనును మానవజాతి యొక్క కుటుంబము నుండి తొలగించిన దేవుని విధానమును యాకోబు అనుసరిస్తున్నవాడిగా ఉన్నాడు – అది ఆయన గుర్తించినా లేకున్నా. ఆదాము మరియు హవ్వలకు ప్రథమ సంతానముగా ఆయన ఎటువంటి ఆశీర్వాదములను లేదా భాగ్యములను ఎదురు చూచినప్పటికి కూడా, తన "సహోదరుని యొక్క రక్తమును" దాచుటకు కయీను ప్రయత్నించుట వలన ఆయనను దేవుడు శపించినప్పుడు కయీను సమస్తము పోగొట్టుకున్నాడు (4:11). తన తండ్రియైన ఆదాము మరణించిన తరువాత మానవాళికి ఒక నాయకుడుగా ఉండుటకు కయీనుకు తగిన గుణము లేదు. ఆయన చేసిన ఆ నరహత్యకు సంబంధించి ఎటువంటి పరితాపాన్ని ఆయన వ్యక్తపరచనూలేదు లేదా

వెల్లడిచేయనూలేదు; బదులుగా, ఆయనకు అహంకారపు వైఖరి కలిగి, "నా దోష శిక్ష నేను భరింపలేనంత గొప్పది" (4:13) అని పలుకుతూ దైవిక అన్యాయానికి ఒక బాధితునిగా తనను ఎంచుకున్నాడు.

తన ప్రజలకు దేవుడు ఎప్పుడు సరియైన నాయకత్వాన్ని అందించాలని ఆశకలిగియున్నాడు. చరిత్ర అంతయు ఈ క్లుప్త వాక్యములో నిగూఢము చేయవచ్చు: "నాయకుడు నడచినట్లుగానే, దేశము కూడా నడుస్తుంది." ఒక కుటుంబపు, గోత్రపు, వంశపు, సంఘపు లేదా ప్రభుత్వపు నాయకుడి విషయంలో కూడా ఇదే నిజముగా అనిపిస్తుంది. కయీను వంటి నాయకుడిని ప్రజలు కలిగియున్నప్పుడు, దేవునిపట్ల ఆగ్రహము మరియు ప్రజలపట్ల అసహ్యాన్ని కలిగియుంటే, దీని ఫలితాలు ఎప్పుడు కూడా విషాదములే. చెడు ఆలోచనల మరియు క్రియల యొక్క వారసత్వం తరచూ తరువాతి వంశములకు అందించబడుతుంది, అంటే కయీను నుండి లెమెకుకు సంప్రాప్తించినట్లుగా. ఈ రెండవ వ్యక్తి కయీను యొక్క సంతానమువాడు మరియు ఆదాము నుండి ఏడవ వంశమువాడు. తన పితరునివలెనే, దేవుని యొక్క ఆజ్ఞలకు గాని లేదా ఆలోచనలకు గాని ఎటువంటి శ్రద్ధను ఇవ్వలేదు. ఏకపత్నీ వివాహ విషయంలో దేవుడు ఏర్పరచిన ఆలోచనయైన ఒక పురుషుడు మరియు ఒక స్త్రీకి మధ్య ఉండవలసిన వైవాహిక బంధానికి విరుద్ధంగా (2:24), లెమెకు ఇద్దరు భార్యలను తీసుకున్నాడు (4:19). ఇంకా, ఆయన ఒక వ్యక్తిని చంపడం మాత్రమే కాక, తన భార్యలనొద్ద ఈ హత్యను గూర్చి గొప్పలు చెప్పుకున్నాడు (4:23, 24).

చెడ్డ నాయకత్వపు వినాశనకరమైన గుణాన్ని తెలిపే మరొక ఉదాహరణను మొదటి శతాబ్దపు తరువాతి భాగంలో ఒక క్రైస్తవ సంఘానికి యోహాను వ్రాసిన మూడవ పత్రికలో చూడగలం. ఈ సంఘంలో ఇద్దరు నాయకులు (బహుశా పెద్దలు) సహోదరులను వ్యతిరేక దిశాగా వెళ్లునట్లు ప్రేరేపిస్తున్నారు. మొదటి వాడు దైవిక సహోదరుడైన గాయి, ఈయనను గూర్చి వయస్సైన ఈ అపొస్తలుడు "సత్యమును అనుసరించు" వానిగా సాక్ష్యమిచ్చాడు (3 యోహాను 4). రెండవవాడు, దియొత్రెఫే, వీడు జ్ఞాన తత్వవాదియైన క్రైస్తవుడు[36] అయినా అయి ఉండొచ్చు లేదా ఈ జ్ఞాన తత్వవాది ఆలోచనలు కలిగియున్నవారికి సానుభూతిపరుడైనా కావచ్చు. సుస్పష్టంగా, దేవుని చూచినట్లుగా మరియు తన యొక్క నిజమైన గుణాన్ని అర్థంచేసుకున్నవాడిగా ఆయన తనగూర్చి చెప్పుకునేవాడు. ఇంకా, ఆ సమాజములో అందరిలో కూడా ఒక ప్రత్యేకత ఉండాలని అనుకునేవాడు; మరియు ఆయనతో విభేదించిన వారినందరిని కూడా "సంఘములోనుండి వారిని వెలివేయు"చుండే వాడు (3 యోహాను 10, 11).

ఒక నమ్మకమైన సహోదరుని ద్వారా యోహాను ఒక పత్రికను గాయికి పంపాడు, మరియు ఈ పత్రిక సంఘములో చదవబడవలసి యుంది. అయినను, దియొత్రెఫే ఈ సహోదరుని స్వీకరించనూ లేదు లేదా ఆ సంఘములో పత్రికను చదువనివ్వనూ లేదు ఎందుకంటే ఆయన యోహాను యొక్క బోధను

వ్యతిరేకించినవాడు (3 యోహాను 9). తిరస్కరించబడిన పత్రిక యేసుక్రీస్తు నిజాముగా శరీరధారిగా వచ్చాడా అనే సత్యాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన జ్ఞాన తత్వవాదుల సిద్ధాంతులను ఖండించేటువంటి 2వ యోహాను కావచ్చు లేదా ఇటువంటి పత్రికే ఇంకొకటి కావచ్చు. అట్టి వ్యక్తులు "మోసగాండ్రు" మరియు అంత్యక్రీస్తులు కాబట్టి సంఘమువారిచే వారు ఆహ్వానింపబడకూడదు లేదా వారితో సహవాసము చేయకూడదు అని యోహాను తెలిపాడు. వారు చేసే "దుష్టక్రియలలో" పాలుపొందుటకు ముందుకు సాగుటను గూర్చిన ప్రమాదము చాలా ఘోరము (2 యోహాను 7-11). యోహాను యొక్క మాటలు చాలా కఠినము గా ఉండవచ్చు, కాని జ్ఞాన తత్వవాదమనే ఒక దుర్బోధ క్రీస్తు సంఘంలో ఒక కొరుకుడు పుండులాంటిది దానిని తప్పక తొలగించవలసినదే. యేసు శరీరధారిగా రావడం అనేది క్రైస్తవ్యమునకు ప్రాథమిక సత్యము: మానవాళి పట్ల దేవునికున్న ప్రేమ ఎంతటి అపారమైనదంటే ఆయన యేసు క్రీస్తు అనే వ్యక్తి ద్వారా వాస్తవముగా మానవ చరిత్రలోనికి ప్రవేశించాడు, పాపులను రక్షించ శ్రమననుభవించుటకు, మరణించుటకు వచ్చాడు (యోహాను 3:16; 2 కొరింథీ. 5:19-21; 1 తిమోతి 1:15).

ఆత్మీయమైన నాయకులలో దేవుడు ఏదైతే కోరుకుంటున్నాడో దియొత్రెఫేలో దానికి వ్యతిరేకమైన లక్షణాలు ఉన్నాయి. ఆయన యొక్క వైఖరి సమాజమందిరములో యేసుద్వారా స్వస్థపరచబడిన పుట్టిగ్రుడ్డివాని విషయమైన సత్యాన్ని తెలుసుకొనుటకుగాను తమ మనస్సులను మరియు కళ్లను మూసుకొన్న పరిసయ్యుల నాయకులను జ్ఞాపకమునకు తెస్తున్నాయి. ఆ గ్రుడ్డివాడు ఇచ్చిన సాక్ష్యమునూ తిరస్కరించలేరు లేదా ఆ స్వస్థతకార్యం జరుగలేదు అని కూడా అనలేరు గనుక వానిని సమాజమందిరము నుండి "వెలివేశారు" (యోహాను 9:34). ఇదే విధంగా, యేసు యొక్క స్వభావమును గూర్చి యోహాను ఇస్తున్న సాక్ష్యమును దియొత్రెఫే అంగీకరించలేదు. ఆయన యోహానును "చెడ్డమాటలతో" నిందించి, తనతో విభేదించిన వారినందరినీ "సంఘమునకు వెలుపలికి" నెట్టివేశాడు.

దియొత్రెఫేతో వ్యక్తిగతంగా మాట్లాడుటకు ఆయన రానున్నాడని యోహాను అన్నాడు (3 యోహాను 10). యోహాను అక్కడకు వచ్చి ఈ అబద్ధ బోధకుని మరియు సంఘనాయుకుణ్ణి ఎదుర్కొన్నప్పుడు ఏమి జరిగిందో మనకు తెలియదు. బహుశా తన అబద్ధములను బట్టి, అననియ వలె (అపొ. 5:5) క్రిందపడి మరణించి ఉంటాడు, లేదా కుప్ర అనే ద్వీపములో పౌలు యొక్క బోధను వ్యతిరేకించిన ఎలుమకు జరిగినట్లుగా గ్రుడ్డివాడు అయిఉంటాడు (అపొ. 13:11). మునుపు "ఉరిమెడు పుతురుడు"గా తెలిసిన ఈ అపొస్తలుడు (మార్కు 3:17) దేవుని ప్రజలలో అధికారదుర్వినియోగమును ఖండిస్తూ తీవ్రమైన తీర్పును పలికి ఉంటాడు అని మనము ఊహించగలము. చాలా ఆలస్యము అవ్వక మునుపు ఈ దియొత్రెఫే తన పాఠమును నేర్చుకున్నాడని మనం ఆశించగలం మాత్రమే, కాని నాయకులు తమ హృదయములలో కాని లేదా జీవితవిధానములలో కాని మార్పునకు

చోటులేనంతగా గర్వముతో నిండిపోగలరు. దేవుడు వారిని పైకెత్తులాగున కొందరు తమను తాము తగ్గించుకొనుటకు కూడా తిరస్కరిస్తారు.

## దేవుని క్షమాపణ: యూదా యొక్క కథ (49:8-12)

దేవుని కృపవలన, జీవితము ఆరంభంలో చేసే పాపములు దేవుని ముందు వ్యక్తులు తమను తాము తగ్గించుకున్నప్పుడు ఉన్నతమైన స్థానములకు హెచ్చించబడకుండా ఆపవు (49:8-12). లేఖనములలో ఉన్న ప్రధానమైన ఆలోచన ఏమంటే దేవుని ముందు తననుతాను తగ్గించుకొని తాను తప్పు చేసినవారి నుండి క్షమాపణ కోరే పశ్చాత్తాపులైన ప్రతియొక్క విశ్వాసిని క్షమించి హెచ్చించుటకు దేవుడు ఆశతో ఎదురుచూస్తున్నాడు. అట్టి మారుమనస్సు ఎప్పుడు అంత తెలికయైతే కాదు, మరియు ఇది కొన్ని సార్లు కొన్ని కష్టాలు మరియు శోధనల తరువాతనే వస్తుంది. ఇదే యాకోబు యొక్క నాలుగవ కుమారుడైన యూదా విషయంలో జరిగింది.

తన జీవితము యొక్క మొదటి భాగములో, యాకోబు కుమారులందరిలో కూడా నాయకత్వాన్ని పొందుకొనుటకు బహుశా అత్యంత తక్కువైన అవకాశములు కలిగినవాడిగా యూదా ఉండి ఉంటాడు. తన సహోదరుడైన యోసేపును ఈయన పరిగణించిన తీరులో ఇది మనకు విదితమగుతుంది. కొంత కాలము జరిగిన తరువాత, యాకోబుకు అత్యంత ఇష్టుడైన యోసేపును ద్వేషిస్తూ యూదా మరియు అతని సహోదరులందరూ పెరిగారు. యోసేపు ఒక ప్రత్యేకమైన ఆదరణను తమ తండ్రి నుండి పొందుతూ మరియు తన తండ్రి దయచేసిన ఖరీదైన వస్త్రమును ధరించేవాడని మిగతా సహోదరులు పట్టలేకుండా ఉండేవారు (37:3, 4). యోసేపుకు వచ్చిన కలలను కూడా ఈ సహోదరులు ప్రోత్సహించలేదు, ఒక దినమున ఈ సహోదరులంతా యోసేపుకు దాసులు అవుతారని ఆ కలల భావం (37:5-11). అవకాశం వచ్చినప్పుడు, మొదట వారందరూ యోసేపును చంపుదామని అనుకున్నారు (37:12-24). ఆ తరువాత వారు ఐగుప్తు దేశమునకు వెళ్లుచున్న మిద్యానీయుల వర్తకులను చూచారు. యోసేపును బానిసగా అమ్మి తద్వారా సొమ్ము చేసుకోవచ్చు అనే సలహాను యూదా ముఖావంగా చేశాడు (37:25-28).

యూదా స్పష్టంగా తలబిరుసు కలిగిన ఒక యౌవనస్తునిగా కనిపిస్తున్నాడు, ఎందుకంటే ఆయన ఇంటిని విడచి పితరుల ఆచారమునకు విరోధంగా తన తండ్రికి తెలియకుండా ఆయన ఆశీర్వాదం లేకుండా, అన్యురాలైన ఒక కనాను స్త్రీని వివాహం చేసుకున్నాడు (38:1, 2). ఆ కలియిక నుండి, యూదా మరియు అతని భార్యకు ముగ్గురు కుమారులు కలిగారు. యూదా తన జ్యేష్ఠుడైన ఏరునకు తామారు అనబడిన ఒక కనానీ స్త్రీని వివాహము కొరకు ఏర్పాటు చేసాడు. కాని, ఏరు చాలా దుర్మార్గుడైనందున దేవుడు తన ప్రాణమును తీసేసుకున్నాడు (38:6, 7).

తరువాత, ప్రాచీన వైవాహిక ఆచారముల ప్రకారం, తన పెద్దకుమారుడైన ఏరునకు సంతానమును పెంచి తన స్వాస్థ్యమును పొందుకొనుటకు వీలుగా తన సహోదరుని భార్యకు భర్తగా ఉండమని యూదా తన రెండవ కుమారుడైన ఓనానుతో చెప్పాడు. అటువంటి బిడ్డ ఏరు యొక్క విధవయైన తామారుకు తదుపరి జీవితములో కొంత ఆధారముగా కూడా ఉండగలడు. ఐనప్పటికీ, ఓనాను కూడా ఒక దుర్మార్గుడే. ఆయన మృతుడైన తన సహోదరుని భార్యను ఒక లైంగిక వస్తువుగా ఉపయోగించి ఆమెను గర్భస్తురాలిని చేయుటకు నిరాకరించాడు. కాబట్టి, దేవుడు తన ప్రాణమును కూడా తీసుకున్నాడు (38:8-10). ఈ సమయమునకు, రెండు సార్లుగా విధవగా మారిన తన కోడలైన తామారు విషయంలో ఏమి చేయాలో యూదాకు పాలుపోలేదు. ఆయనకు షేలా అనబడే మూడవ కుమారుడు ఉన్నాడు; కాని తామారు శపించబడిన ఒక స్త్రీయని, ఒకవేళ తన కనిష్ట కుమారుని కూడా ఆమెకిచ్చి వివాహం చేస్తే ఆయన కూడా మరణించునేమోనని యూదా భయపడిపోయాడు. కాబట్టి, షేలా పెద్దవాడగు వరకు ఆమె వెళ్లి తన తండ్రి ఇంటిలోనే ఉండవలసినదిగా యూదా తామారుతో అన్నాడు (38:11).

కొంత సమయము గడవగా, యూదా యొక్క భార్య మరణించింది మరియు తన మామ షేలాను తనకు భర్తగా ఇచ్చుటకు ఇష్టపడుటలేదనే విషయం తామారు గ్రహించింది. నిరాశలో ఉండి, తిమ్నా అనే పట్టణములో గొఱ్ఱెలకు బొచ్చుకత్తిరించు ఒక వేడుకలో పాలుపొందుటకు యూదా వెళ్లవలసిన త్రోవలో తనను తాను కప్పుకొని ఒక వేశ్యలా నటించి నిలుచుందునని తామారు ఒక వంచక పథకము వేసుకొంది. తామారు ఊహించినట్లుగానే, యూదా అటుగా వెళ్లుచుండగా ఆమెను చూచి వేశ్యగా భావించి ఆమెతో శయనించుటకు ప్రతిపాదించాడు. విలువగల వస్తువేదీ ఆయనతో అప్పుడు లేనందున రుసుముగా తరువాత ఒక మేకపిల్లను పంపుదునని ఆమెతో వాగ్దానము చేసాడు. కాని, ఆయన నుండి ఒక ప్రతిజ్ఞను తీసికొనుటకు తామారు చాలా తెలివిగలది: ఆయన యొక్క ముద్రను, దారమును, మరియు చేతికఱ్ఱను కుదువ పెట్టుకుంది. ఆమె ఆ మేకపిల్లను గూర్చి అసలు పట్టించుకోలేదు (38:12-18); ఆమెకు కావలసినదల్లా ఒక కుమారుని కనడమే.

తాను వేశ్యగా భావించిన ఆ స్త్రీనొద్దకు యూదా ఆ రుసుమును పంపుటకు ప్రయత్నించగా, ఆమె అక్కడ లేదు. మూడు నెలలు గడిచిన తరువాత, తామారు ఒక వేశ్యగా నటించి ఇప్పుడు గర్భవతి అయినదని యూదా విన్నాడు. ఆమె బయటకు తేబడి దహించివేయబడాలి అని ఆయన కోపంగా అన్నాడు, కాని తన మామకు ఆమె ఈ సందేశాన్ని పంపింది: "ఇవి యెవరివో ఆ మనుష్యుని వలన నేను గర్భవతినైతిని" (38:25). యూదా తన ముద్రను, దారమును మరియు చేతికఱ్ఱను చూచినప్పుడు తన పాపమును బట్టి ఒప్పించబడినవాడై "ఆమె నాకంటె నీతిమంతురాల"ని చెప్పాడు (38:26). షేలాను తనకు భర్తగా ఇవ్వకుండా నిరాకరించి ఇట్టి హేయమైన కార్యమునకు ఆమె తెగించులాగున తామారును చేసానని ఆయనకు తెలుసు. విచారకరమైన ఈ సంఘటన తరువాత, యూదా

తామారు పట్ల తగిన మర్యాదను చూపి తరువాత ఆమెతో ఎటువంటి సంబంధము పెట్టుకోలేదు (38:26). ఆరు నెలల తరువాత, ఆమె కవలలకు జన్మనిచ్చింది: పెరెసు మరియు జెరహు (38:29, 30).

చాలా సంవత్సరాల తరువాత ఆగ్నేయ మధ్యధరా ప్రాంతంలో గొప్ప కరవు వచ్చినప్పుడు వరకు యూదా జీవితమును గూర్చి మనకు చాలా తక్కువే తెలుసు. ఈ కరవు యూదా మరియు యాకోబు యొక్క మిగతా తొమ్మండుగురు కుమారులకు ఐగుప్తు దేశమునకు వెళ్లుటకు ఒక వేదికగా అయింది. ఆ పరిసర ప్రాంతములలోని అనేకుల వలె, ఆహారమును కొనుగోలు చేయుటకు వారు ఐగుప్తు వెళ్లవలసి వచ్చింది (41:53-57). ఆహారమును గూర్చిన అవసరత కూడా యాకోబు కుటుంబమునకు యూదా ఒక నాయకునిగా అవ్వడానికి ఒక అవకాశాన్ని ఇచ్చింది.

కరవు వలన తన కుటుంబం గొప్ప సంక్షోభంలో ఉండటం చూచి, యూదా తన మనస్సును మార్చుకోవడం మొదలుపెట్టాడు. ఆయన ఇకెంతమాత్రమూ తన స్వార్థం కొరకు చూచుకోలేదు; కాని, తన కుటుంబము యొక్క పోషణ మరియు తన తండ్రి యొక్క మానసిక మరియు భౌతిక క్షేమము తన సొంత ఇష్టముల కంటే కూడా చాలా ప్రాముఖ్యమైనవని ఆయన గ్రహించడం ప్రారంభించాడు. ఆహారమును కొనుటకు సహోదరులు ఐగుప్తునకు ప్రయాణమై వెళ్లినప్పుడు అక్కడి ఐగుప్తీ నాయకుడు (యోసేపు) వారందరికి ఇంకెక్కువ ఆహారము అవసరమైన సమయానికి వారు తిరిగి వచ్చేటప్పుడు తప్పకుండా వారితో బెన్యామీనును తెస్తామనే మాటకు ఆధారముగా షిమ్యోనును చెరసాలలో ఉంచినప్పుడు ఈ విషయం స్పష్టమైంది. యూదా మరియు తన సహోదరులు కనానుకు తిరిగొచ్చి తమ తండ్రియైన యాకోబుతో ఈ విషయం చెప్పినప్పుడు ఆయన ఈ విషయాన్ని గట్టిగా వ్యతిరేకించాడు. నిజానికి, తనకు సంక్రమిస్తున్న ఇబ్బందులన్నిటికి తన కుమారులే బాధ్యులనే తన అనుమానాన్ని ఆయన బయలుపరచాడు. "మీరు నన్ను పుత్రహీనునిగా చేయుచున్నారు; యోసేపు లేడు; షిమ్యోను లేడు; మీరు బెన్యామీనును కూడ తీసికొనపోవుదురు; ఇవన్నియు నాకు ప్రతికూలముగా ఉన్నవని ఆయన అన్నాడు (42:36).

వారు తెచ్చిన ఆహారము అంతయు అయిపోయి మరలా వారు కరవును అనుభవించునంత వరకు యాకోబు తన కుమారులతో ఐగుప్తునకు తిరిగి బెన్యామీనును కూడా పంపించుటకు మొండిగా నిరాకరించాడు. అప్పుడు యూదా తన తండ్రితో విజ్ఞాపన చేస్తూ, "ఆ చిన్న వానిని నాతో కూడ పంపుము, మేము లేచి వెళ్లుదుము, అప్పుడు మేమే కాదు నీవును మా పిల్లలును చావక బ్రదుకుదుము" అని అన్నాడు (43:8). ఇంకా, "నేను అతనిగూర్చి పూటపడుదును, నీవు అతనిగూర్చి నన్ను అడుగవలెను; నేను అతని తిరిగి నీయొద్దకు తీసికొనివచ్చి నీయెదుట నిలువబెట్టనియెడల ఆ నింద నా మీద ఎల్లప్పుడును ఉండును" అని అన్నాడు (43:9). ఆఖరుగా, యూదా ఇతరుల విషయములను తన సొంత

విషయముల కంటే ఉన్నతముగా భావిస్తున్నాడు. బెన్యామీనుకు ఒకవేళ ఏదైనా హాని జరిగిన యెడల ఆ బాధ్యతను తానే తీసుకొనుటకు ఇష్టపడుతున్నాడు. ఇంకా కొంత ఆహారమును కొనుటకు తన మిగతా కుమారులందరితో పాటు ఐగుప్తునకు తిరిగి వెళ్లుటకు బెన్యామీనును పంపుటకు యాకోబు కొంచెం శాంతించి అనుమతించాడు; మరియు ఆయన వారితో కొంచెము మస్తకి, కొంచెము తేనె, బోళము, పిస్తాచకాయలు, మరియు మొదటిసారి వారు ఆహారమునకు చెల్లించిన రుసుమునకు రెండింతలు రుసుమును కూడా పంపాడు. వారు వెళ్లేముందు, నిర్గమన ఆశీర్వచనమును ఆయన పలికాడు: “ఆ మనుష్యుడు మీ యితర సహోదరుని బెన్యామీనును మీ కప్పగించునట్లు సర్వశక్తుడైన దేవుడు ఆ మనుష్యుని యెదుట మిమ్మును కరుణించును గాక. నేను పుత్రహీనుడనై యుండవలసిన యెడల పుత్రహీనుడనగుదునని” వారితో చెప్పాడు (43:14). యూదా యొక్క ప్రభావము వలన, తన కుటుంబ అవసరతల కొరకు తన సొంత అభీష్టాలను కూడా త్యాగము చేయుటకు యాకోబు ఆఖరుకు సన్నద్ధుడయ్యాడు; కాని త్యాగము ఏమీ అవసరపడకుండా తన కుమారులందరూ తిరిగి ఇంటికి వచ్చునట్లు దేవుడు చేస్తాడు అని ఆయన ప్రార్థించాడు. ఇది చెప్పబడిన తరువాత, సహోదరులు అందరూ ఇంకా కొంచెము ఆహారమును కొనుటకు ఐగుప్తునకు తిరిగి వచ్చారు – మరియు బెన్యామీను వారితో కూడా ఉన్నాడు.

యూదా నాయకత్వములో, తమను మరలా పరీక్షించుటను తెలుసుకొని మాత్రమే సహోదరులు ఐగుప్తుకు తిరిగివచ్చిరి. వారికి తెలియకుండానే, వారు మారారో లేదో, తనను బానిసత్వములోనికి అమ్మివేసినందుకు నిజముగా వారు బాధపడుతున్నారో లేదో మరియు వారు మరలా తిరిగి కుటుంబముగా ఒకటవుతారో లేదో అని యోసేపు ఇంకను తెలుసుకొనుటకు ప్రయత్నిస్తున్నాడు. రెండవ సారి, వారు వారియొక్క రూకలను వారియొక్క ధాన్యపు గోనెలలో కనుగొనిరి, మరియు బెన్యామీను యొక్క గోనెలో ఒక వెండి గిన్నెను కనుగొనిరి (44:1, 2). మరలా, సోదరులు ఆరోపణ పాలయ్యారు. పాలకుని యొక్క గృహనిర్వాహకుడు వారు మేలుకు కీడు చేసిరని సాధారణ ప్రకటన చేసెను, కానీ నిర్దిష్ట నేరారోపణ తీవ్రమైనది: శకునము చూచుటకు ఉపయోగించు వెండి గిన్నె దొంగతనము. యజమాని యొక్క గిన్నె ఎవని యొద్ద ఉండునో వాడు రాజ్యాధికారి యొక్క దాసుడగునని, మిగిలిన వారు స్వేచ్ఛగా వెళ్లుటకు అనుమతించబడెదరు గృహ నిర్వాహకుడు చెప్పెను. గిన్నె బెన్యామీను యొక్క సంచిలో దొరికినప్పటికినీ, సోదరులు అందరును పట్టణమునకు తిరిగి వచ్చి ఐగుప్తు పాలకుడు యోసేపు యెదుట నేలను సాగిలపడెను (44:12, 13).

యూదా తమను తాము నిర్దోషులుగా కనుపరచకొనలేమని ఒప్పుకొనెను; దేవుడే వారి దోషములకు ప్రతీకారము చేయుచున్నాడని అతడు నమ్మెను. అందువలన, సోదరులు అందరు ప్రభువుకు దాసులమగుదుము అని అతడు చెప్పెను. అయితే ప్రభువు ఆ మనవిని తిరస్కరించెను; తన బానిసగా

బెన్యామీనును అతడు నిశ్చయించెను, మరియు ఇతరులు తమ తండ్రి యొద్దకు చేరుకొనవచ్చు. బెన్యామీను తమ తండ్రి యొక్క ముసలితనమున జన్మించిన బిడ్డ అని మరియు అతనికి ఒకే సహోదరుడు ఉండెనని, అతడు చనిపోయెనని (యోసేపు) ఐగుప్తు పాలకునితో యూదా వినయముగా ప్రాధేయపడెను. ". . . వాని తల్లికి వాడొక్కడే మిగిలియున్నాడు, మరియు వాని తండ్రి వానిని ప్రేమించుచున్నాడు" అని అతడు చెప్పెను (44:20). వారితో తిరిగి బెన్యామీను వెంబడించుటకు తమా తండ్రి అనుమతించుట ఎంత కష్టమో పాలకునికి అతడు వివరించెను ఎందుకంటే తన జీవితము తన చిన్నకుమారునిలో ఎక్కువగా ముడిపడి ఉంది ఒకవేళ అతడికి ఏమైనను జరిగిన అతడు చనిపోవును. చివరిగా, అతడు చిన్నవానికి తానే హామీగా వాగ్దానము చేసెను మరియు ఒకవేళ ఆ చిన్నవానిని ఇంటికి సురక్షితముగా తీసుకునిరాకుండా ఏమి జరిగిననూ ఆ బాధ్యత తానే బరించవలెనని యూదా వివరించెను. అతనిని ఐగుప్తులో బానిసగా ఉంచి మరియు బెన్యామీనును మరియు ఇతర సహోదరులను సురక్షితముగా ఇంటికి వారి తండ్రి యొద్దకు పంపమని శక్తివంతమైన పాలకుని అడిగెను. "ఈ చిన్నవాడు నాతోకూడ ఉంటేనేగాని నా తండ్రియొద్దకు నేనెట్లు వెళ్లగలను? వెళ్లినయెడల నా తండ్రికి వచ్చు అపాయము చూడవలసి వచ్చును" అని అతడు చెప్పెను (44:34).

ఆ చివరి ప్రకటనతో, యోసేపును బానిసగా అమ్మమని తన సహోదరులకు విజ్ఞప్తి చేసిన యూదాకు ఒకప్పుడు కలిగిఉండే అదే స్వార్థము మరియు ద్వేషపూరితమైన స్వభావము ఇకపై లేదని యోసేపును ఒప్పింపచేసింది. అతడు సంవత్సరాలుగా పరిపక్వత సాధించెను.

యోసేపు యొక్క క్షమాపణా సాక్షము యూదా మరియు తన సహోదరులు వినినప్పుడు వారు బానిసత్వమునకు అమ్మివేసినందుకు దుఃఖపడకూడదు మరియు వారితో వారు కోపపడకూడదు, వారు ఆశ్చర్యముతో నిశ్శబ్దంగా ఉండిరి. "ప్రాణరక్షణ కొరకు దేవుడు మీకు ముందుగా నన్ను పంపించెను" అని యోసేపు చెప్పెను (45:5), కానీ అతడు ఇది దైవ సంకల్ప ఆలోచనను మూడుసార్లు పునరావృతంచేసి వారిని ఒప్పించుట సోదరులకు దిగ్భ్రాంతిని కలిగించింది.

చివరిగా, దేవుని మార్గదర్శకములో యూదా మరియు యోసేపులకు గొప్ప మారణ దీవెనలను ఎందుకు ఇచ్చెనో స్పష్టమవుతుంది. బెన్యామీనును ఒక జీవితకాల బానిసత్వము నుండి వేరుచేయుట అనునది ఈ కథనములో యూదా యొక్క ప్రేరణ. ఒకవేళ రాహేలు యొక్క కుమారుడు తన సహోదరుల వెంబడి తమ ఇంటికి తిరిగి వెళ్లకపోతే యాకోబు గుండె చెదరి చనిపోవునని కుడా అతడు తెలుసుకొనెను.

యుదా యొక్క త్యాగము స్వభావరీత్యా ప్రత్యామ్నాయముగా ఉంది, ఒకవిధమైన యేసు యొక్క బలియర్పణకు సూచనగా ఉంది. వాస్తవానికి, క్రీస్తు యొక్క ప్రత్యామ్నయ బలియర్పణ మరింత గొప్పది! ఆయన ఇష్టపూర్వకముగా తనను తాను తగ్గించుకొని ఒక దాసునిగా భూమిమీదకు వచ్చెను, మరియు

ఆయన మన స్థానములో శ్రమపడి మరియు శిలువ మరణమును ఎంచుకొనెను. పాపము మరియు మరణము యొక్క బానిసత్వము నుండి మనకు విముక్తి కలిగించుటకు మరియు మన పరలోక తండ్రి ఇంటికి చేరుకొనుటకు అతడు మన పాపముల నిమిత్తము మరణించెను.

యూదా యొక్క ఉదాహరణ—మరియు, యేసు యొక్క ఆ, ఒక గొప్ప భావన, యాకోబు యొక్క మనసులో ఉన్న ఒక స్పష్టమైన ఉదాహరణ అతడు చెప్పినప్పుడు మనకు తెలుపబడింది, "ప్రభువు దృష్టికి మిమ్మును మీరు తగ్గించుకొనుడి, అప్పుడాయన మిమ్మును హెచ్చించును" (యాకోబు 4:10; 4:6 చూడండి). దేవుడు ఐగుప్తులో తన ప్రజల యొక్క శారీరక రక్షకుడు యోసేపును లేవనెత్తెను, మరియు తన వారసులు వాగ్దాన దేశములో రెండింతల భాగమును వారసత్వముగా పొందుకొనెను. అదేవిధముగా, దీవెనల ద్వారా తన కుమారులపై ప్రసాదించినట్లు, యూదా ఐగుప్తులో యాకోబు యొక్క కుటుంబమునకు నాయకునిగా హెచ్చింపబడెను. తుదకు, యూదా గోత్రము నుండి, ఆయన ఇశ్రాయేలులో దావీదును గొప్ప రాజుగా చేసెను. కాలము సమీపించినప్పుడు, శరీర ప్రకారముగా ప్రభువు దావీదు యొక్క వారసులలోని గొప్పవానిని లేపుకొనును: యేసు, మెస్సీయ మరియు రక్షకుడు, అతడు ఇశ్రాయేలీయులను మాత్రమే గాక, అన్ని దేశముల ప్రజలను రక్షించును. ప్రభువు దృష్టిలో తమను తాము తగ్గించుకొనిన వారు ఆయన సానిధ్యములోనికి నిత్యత్వమునకు హెచ్చింపబడుదురు.

## ఒక జీవితమును సంక్షేపించుట (49:28-33)

ఒక ఆట లేక పోటి అని లేకుండా, క్రీడలన్నిటిలో ఉపయోగించే ఒక నానుడి సాధారణముగా సత్యము: "ఇది మీరు ఎంత మంచిగా మొదలుపెట్టారు అనునది కాదు, కానీ మీరు ఎంత బాగా ఆ గణనలను పుర్తిచేసారన్నదే ముఖ్యం." ఇది దేవుని ప్రజల జీవితాలలో కుడా నిజం. యాకోబు తన విశ్వాస యాత్రను సరిగ్గా మొదలుపెట్టలేదు; ఆదికాండములో మనము చూసినట్టుగా, తన ఆధ్యాత్మిక జీవితములో అనేకమైన హెచ్చు తగ్గులు ఉన్నాయి. అయితే, తన కుమారులలో ఇద్దరు, యోసేపు మరియు యూదా జీవితాలలో దేవుని యొక్క దైవాధీనమైన కార్యముల వలన అతడు మంచిగా ముగించెను; తన సంవత్సరములు తగ్గుతుండగా వారి తండ్రి విశ్వాసమును మరలా కాంతివంతము చేయుటకు దేవుడు వారిని ఉపయోగించుకొనెను. యాకోబునకు మాత్రమే సూచిస్తూ విశ్వాసమునకు గొప్ప అధ్యాయమైన, హెబ్రీ 11, తన జీవితమును ఏ విధముగా అతడు ముగించెనో తెలుపుతుంది: "విశ్వాసమునుబట్టి యాకోబు అవసానకాలమందు యోసేపు కుమారులలో ఒక్కొక్కని ఆశీర్వదించి తన చేతికర్ర మొదలుమీద ఆనుకొని దేవునికి నమస్కారము చేసెను" (హెబ్రీ. 11:21; ఆది. 47:31 చూడండి).

దేవుని కృప ఎల్లప్పుడూ సమృద్ధిగా ఉంటుందని (రోమా 6:1) మరియు పశ్చాత్తాపపడుటకు మరణమునకు ముందు తగినంత సమయము అనుమతిస్తాడని అనుకొంటూ, "పాపములో కొనసాగుటకు" యాకోబు యొక్క ఆధ్యాత్మిక పోరాటాల యొక్క చాలా సంవత్సరములను ఒక దేవుని బిడ్డ సాకుగా ఉపయోగించకూడదు. మనకు రేపటిని గూర్చిన ఏ వాగ్దానము లేనందువలన, విశ్వాస-పోరాటములో మంచిగా పరుగెత్తుటకు ఒకేఒక్క మార్గము ఏమిటంటే, దేవుని యొక్క పిలుపునకు "ఈ దినమే" స్పందించుట అనునది (హెబ్రీ. 3:12-15). క్రిందకు పడద్రోయు మరియు సులువుగా చిక్కులుబెట్టు పాపమును విడిచిపెట్టి మరియు నిరంతరము మనకు విజయమును ప్రోత్సహించు "యేసు వైపు చూడవలెను" అనునది దీనిలో చేర్చబడియున్నది (హెబ్రీ. 12:1, 2).

క్రీస్తు శిష్యులు వారియొక్క విశ్వాసములో ఎప్పుడూ బలవంతులు కారు. క్రీస్తు ఎవరో, అతడు ఏమి సాధించుటకు ఉద్దేశించేనో, మరియు అతడు వారినిగూర్చి ఏమి అంచనా వేసెనో అనువాటిని గూర్చి వారు చాలాసార్లు అపార్థము చేసుకొనెను. ప్రజలమీద పాలకులుగా సింహాసనము మీద కూర్చొనుటకు ఎదురుచూచుటకు బదులు (మత్త. 20:20-28), అవసరములో ఉన్నవారికి సేవచేయవలెనని, రోగులను సందర్శించవలెనని (మత్త. 25:31-46), మరియు మురికి దారులు తొక్కిన వారి పాదములను కూడా కడుగమని (యోహా. 13:2-17) యేసు వారిని కోరెను.

యేసు యొక్క బోధన తన శిష్యుల యొక్క తలంపులను తలక్రిందులు చేసినది; మరియు అతడు బంధింపబడినప్పుడు, వారందరూ అతనిని విడిచి చీకటిలోనికి పారిపోయిరి. పేతురు కూడా అతనిని నిరాకరించెను (మత్త. 26:56, 74). యేసు సమాధిలో ఉన్నప్పుడు, మూసివేయబడిన తలుపుల చాటున భయముతో శిష్యులు దాగుకొనిరి (యోహా. 20:19); మూడవ దినమున జీవముతో అతడు వారికి ప్రత్యక్షమగువరకు వారి విశ్వాసము వేగవంతముకాలేదు. అతనును ముట్టిన తరువాత (లూకా. 24:33-43; యోహాను 20:19-25) మరియు అనేక సత్యమైన రుజువులు చూసిన తరువాత, అతడే "మార్గము, సత్యము, మరియు జీవము" అని వారు తెలుసుకొనిరి (యోహా. 14:6). అప్పుడు, దేవుని రాజ్యమును గూర్చిన నలభై రోజుల బోధనల యొక్క చివరిలో, పరిశుద్ధాత్మ వలన, పైనుండి వారిమీదకు రాబోవు శక్తిని వారికీ అతడు వాగ్దానము చేసెను. యేరూషలేములోను, యూదయ, సమరయ దేశాములయంతటను "భూదిగంతముల వరకును" వారు అతనికి సాక్షులుగా ఉందురు (అపొస్తలుల కార్యములు 1:8). ఈ సూచన వారికి ఇచ్చిన తరువాత, అతడు వారిని ఒలీవల కొండమీదకు తీసుకొనివెళ్లి మరియు ఆరోహణమాయెను (అపొస్తలుల కార్యములు 1:9).

ప్రార్థనలో మరియు గ్రహించుటలో అపొస్తలులు ఇంకను పది దినములు గడిపిరి. అప్పుడు, పెంతెకొస్తు దినమున, పరిశుద్ధాత్మ వారిమీదకు వచ్చినప్పుడు, యేసు క్రీస్తు అన్నీ జాతుల వారికి రక్షకుడు మరియు ప్రభువు అని ప్రకటించుట

ద్వారా వారి విశ్వాసపు—నడకలో క్రొత్త దశను మొదలుపెట్టిరి. (అపొస్తలుల కార్యములు 2:1-4, 22-42). యేసు వ్యక్తిగత పరిచర్య యొక్క మొదటి మూడు సంవత్సరములలో వారు పందెములో గొప్ప విశ్వాసముతో పరుగెత్తలేదు; ఏదేమైనా, వారు చాలా మంచిగా ముగించిరి. పురాతన ప్రపంచములో తెలిసిన దేశములకు అపొస్తలులు సువార్తను ప్రకటించేవారిగా ఉన్నారు. చివరికి, తార్సువాడైన సౌలు (పౌలు) అపొస్తలులలో చివరివానిగా ఉండుటకు దేవునిచే పిలువబడెను (అపొస్తలుల కార్యములు 9:1-20; 1 కొరింథీ. 15:1-10), మరియు రోమా సామ్రాజ్యములో జనాభా కలిగిన గొప్ప కేంద్రములకు అతడు సువార్తను తీసుకొనివెళ్లెను. తన జీవితము చివరిలో. తిమోతికి వ్రాసిన పత్రికలో, దేవుని ప్రజలైన వారందరికి ప్రోత్సాహముతో వర్తించే ఒక ప్రకటనను అతడు చేసెను: ఒక వ్యక్తి యొక్క తాలంతులతో సంబంధము లేకుండా, విశ్వాసము యొక్క "మంచి పోరాటము" అతడు పోరాడవచ్చును మరియు "పరుగును" కడముట్టించవచ్చును. "తన ప్రత్యక్షతను" అపేక్షించు వారికందరికిని "నీతి కిరీటమును" దేవుడు వాగ్దానము చేసెను (2 తిమో. 4:7, 8).

యేసు క్రీస్తు ఈ భూమి మీదకు వచ్చుట అనునది అబ్రాహాముకు మరియు తన సంతానమునకు ఉన్న దేవుని పిలుపు యొక్క చివరి నేరవేర్పు.తన మరణము మరియు పునరుద్ధానము ద్వారా, అతడు "భూమిమీదనున్న అన్ని కుటుంబములకు" ఆశీర్వాదముగా, "జీవమును మరియు అక్షయతను సువార్తవలన వెలుగులోనికి తెచ్చెను" (2 తిమో. 1:10) అన్ని దేశముల ప్రజలు "క్రీస్తు యేసులో ఉన్న విశ్వాసము వలన దేవుని" పిల్లలుగా లెక్కించవచ్చును (గలతీ. 3:26). ఇది ఎలా నిజమవుతుందో అనుదానిపై పౌలు ఇంకను వివరించెను:

> క్రీస్తులోనికి బాప్తిస్మముపొందిన మీరందరు క్రీస్తును ధరించుకొనియున్నారు. ఇందులో యూదుడని గ్రీసుదేశస్థుడని లేదు, దాసుడని స్వతంత్రుడని లేదు, పురుషుడని స్త్రీ అని లేదు; యేసుక్రీస్తునందు మీరందరును ఏకముగా ఉన్నారు. మీరు క్రీస్తు సంబంధులైతే ఆ పక్షమందు అబ్రాహాముయొక్క సంతానమైయుండి వాగ్దానప్రకారము వారసులైయున్నారు (గలతీ. 3:27-29).

---

సూచనలు

[1]John T. Willis, *Genesis*, The Living Word Commentary (Austin, Tex.: Sweet Publishing Co., 1979), 448. [2]Kenneth A. Mathews, *Genesis 11:27—50:26*, The New American Commentary, vol. 1B (Nashville: Broadman & Holman Publishers, 2005), 888; n. 577. [3]Ibid. [4]బైబిలు ఆలోచన ప్రకారము ఒక ప్రవక్త అనగా మరొకని కొరకు మాట్లాడువాడు, తన నోటివలె (చిన్న పరిమాణము). మోషే దేవుని యొక్క వాచకుడు అని చెప్పవచ్చు (ప్రవక్త), అతడు ఆహారోనుతో ఆయన మాటలు చెప్పెను. ఆహారోను, తిరిగి, మోషే యొక్క వాచకుడు అని చెప్పవచ్చు (ప్రవక్త), అతడు తన

మాటలను ప్రజలకు చెప్పెడివాడు (నిర్గమ. 4:10-16; 7:1, 2). [5]"యూదా" అను పేరు "స్తుతి" అను హెబ్రీ పదమునకు సంబంధించినది, కాబట్టి లేయా యొక్క ప్రకటన ఒక పద ప్రయోగము కలిగియుంది. [6]యోబు 16:12లో యోబు *'orep*ను ఒక రూపకాలంకార విధముగా ఉపయోగించెను. అతడు దేవుడు తన శత్రువని భావించెను, మరియు మెడపట్టుకొని అతనిని అందుకొని మరియు వణికించి "ముక్కలుగా" చేసెనని అతడు ఆయనపై ఆరోపణ చేసెను. [7]ఒక శత్రువు పారిపోవుటకు వేనుకకు తిరిగిన సందర్భములో, 49:8లో అదే హెబ్రీ పదము "మెడ"కు "వెనుక" అని అనువదించవచ్చు (నిర్గమ. 23:27; 2 సమూ. 22:41; కీర్తనలు 18:40). [8]2 సమూయేలు 8:1-15లో దావీదు యొక్క విజయాల సారాంశము ఇవ్వబడినది. [9]49:9b యొక్క వరుసలు సంఖ్యాకాండము 24:9aనకు సమాంతరముగా ఉన్నాయి. [10]James B. Pritchard, *The Ancient Near East in Pictures: Relating to the Old Testament*, 2d ed. (Princeton, N.J., Princeton University Press, 1969), 152 (no. 441), 153 (no. 445), 156 (no. 454), 159 (no. 463).

[11]అయితే, ఎఫ్రాయిము అడివి నుండి తప్పించుకొనినప్పుడు అబ్షాలోము ఒక కంచర గాడిదమీద ఎక్కి వెళ్లుచుండెను. అతని సైన్యము అతని తండ్రి, దావీదు యొక్క సేవకులు ఓడించెను (2 సమూ. 18:6–9). [12]Bruce K. Waltke, *Genesis: A Commentary* (Grand Rapids, Mich.: Zondervan Publishers, 2001), 609, n. 197. [13]సామెతలు 23:29–33 చూడండి, అది ద్రాక్షారసము ఎక్కువగా త్రాగుట వలన ఒక వ్యక్తికి "విపరీతమైనవి కన్నులకు కనబడును" అని తెలుపుచున్నది. [14]Mathews, 897. [15]"దగ్గర" అనునది ఈ విభక్తికి అదనపు అర్థము. (Francis Brown, S. R. Driver, and Charles A. Briggs, *A Hebrew and English Lexicon of the Old Testament* [Oxford: Clarendon Press, 1962], 511.) [16]Willis, 452. [17]Gordon J. Wenham, *Genesis 16—50*, Word Biblical Commentary, vol. 2 (Dallas: Word Books, 1994), 481. [18]Ibid. [19]W. F. Albright, trans., "The Moabite Stone," in *Ancient Near Eastern Texts: Relating to the Old Testament*, 3d ed., ed. James B. Pritchard (Princeton, N.J.: Princeton University Press, 1969), 320. [20]Victor P. Hamilton, *The Book of Genesis: Chapters 18—50*, The New International Commentary on the Old Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1995), 676–77.

[21]Mathews, 903, n. 630. [22]రాహేలు, యాకోబు యొక్క ప్రియమైన భార్య, స్పష్టంగా మక్పేలా గుహలో పాతిపెత్తబడలేదు ఎందుకంటే 35:16–20 ప్రకారము, ఆమె ఎక్కడో బేతేలు మరియు బెత్లెహేము మధ్యలోచనిపోయి సమాధి చేయబడెను. [23]Jon D. Levenson, "Genesis," in *The Jewish Study Bible*, ed. Adele Berlin and Marc Zvi Brettler (New York: Oxford University Press, 2004), 97; Ronald Youngblood, Notes on Genesis, in *The NIV Study Bible*, ed. Kenneth Barker (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1985), 79. [24]"Targum of Onkelos," in *The Targums of Onkelos and Jonathan Ben Uzziel on the Pentateuch*, trans. J. W. Etheridge (New York: KTAV Publishing House, 1968), 152. [25]Millar Burrows, *More Light on the Dead Sea Scrolls* (New York: Viking Press, 1958), 401. [26]Willis, 451. [27]సుమారు క్రీ.శ. 800 వరకు అచ్చులు హెబ్రీలో జోడించబడలేదు, మరియు యూదా పండితులు అసలు ఉద్దేశము కొరకు పదములను పూర్తిచేయుటకు అన్ని సార్లు సరైన అచ్చులను చేర్చియుండకపోవచ్చు. [28]యెషయా 18:7లో ఇలాంటి వాక్య భాగము "సైన్యములకు అధిపతియైన యెహోవా" కొరకు రాజైన హిజ్కియా యొద్దకు తేబడిన ఒక నివాళిని సూచిస్తుంది. [29]Florentino García Martínez, *The Dead Sea Scrolls*

*Translated: The Qumran Texts in English*, trans. Wilfred G. E. Watson, 2d ed. (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1996), 215 (col. 5). [30]హెబ్రీలో, ఆ పదమునకు అర్థము "అభిషక్తుడు" (మెస్సీయ). అహరోను సంతానమైన, యాజకులందరూ, దావీదు సంతానమైన, రాజులందరూ, అభిషేకింపబడినవారు గనుక, ఒక అర్థములో, వారందరూ దేవుని యొక్క మెస్సీయ్యలు. ఏదేమైనా, పాతనిబంధనలో దావీదు యొక్క జీవితములో ఎక్కువ కాలము అభిషేకింపబడిన (సంబంధమైన) రాజుగా నిలిచెను; మరియు అతడు క్రీస్తు యొక్క ఒక రకము వలె ఆయెను. యేసు తన వ్యక్తిగత పరిచర్యను మొదలుపెట్టుటకు సిద్ధపడినప్పుడు, బాప్తీస్మములో పరిశుద్ధాత్మచే అతడు అభిషేకింపబడెను (యోహాను 1:32-34; అపొస్తలుల కార్యములు 10:38). అతడు పరలోకమునకు ఆరోహణమయ్యి దావీదు సింహాసనముమీద కూర్చుండునంతవరకూ ప్రభువు మరియు "క్రీస్తుగా" (ὁ χριστός, *ho Christos*, "దూత," లేదా "అభిషక్తుడు") అతని గొప్ప పాలనను అధికారకముగా మొదలుపెట్టలేదు (అపొస్తలుల కార్యములు 2:29-36). యేసు గొప్ప దేవుని సంబంధమైన దావీదు సంతానము, తన శాశ్వత ఆధ్యాత్మిక రాజ్యముపై (యోహాను 18:36, 37; కొలస్సి. 1:12-14; హెబ్రీ. 12:22-24, 28, 29) గొప్పవానిగా "దావీదు చిగురైన, యూదా గోత్రపు సింహము" వలె అతడు ఇప్పుడు పాలించును (ప్రకటన 5:5).

[31]"నిత్యమైన" లేదా ఎన్నటికిని" (עוֹלָם, *'olam*) అను పదము అది దేవుని లేదా ఆయన గుణములను సూచించినప్పుడు కేవలము "శాశ్వతమైన" లేదా "నిత్యమైన" అని అర్థము. ఆ పదము యొక్క ప్రాథమిక అర్థము "శాశ్వతకాలము," సందర్భమును బట్టి, ఒక దీర్ఘ లేదా ఒక తక్కువ కాలము అయి ఉంటుంది (1 సమూ. 1:11, 22-24, 28; యోహాను 1:17; 2:6 చూడండి). [32]Tacitus *Agricola* 30. [33]మోషే చట్టము క్రింద కుమార్తెల వారసత్వాన్ని గూర్చి నియమానికి మినహాయింపు చేసెను, ఒకవేళ వారికి సహోదరులు లేకపోయినట్లయితే (సంఖ్యా. 27:1-11). [34]హెబ్రీ అక్షరాలా "ఆశీర్వాదముగా ఉందువు" అని చెప్తుంది. [35]"తరువాత "యెరూషలేము" పేరు పెట్టబడిన పట్టణము యొక్క మొదటి పేరు "షాలేము" (కీర్తనలు 76:2). [36]Gnosticism మొదటి శతాబ్దము క్రీ.శ. ద్వితీయార్థములో కొన్ని సంఘములను చెరపిన ఒక అన్య బోధ. కొంతమంది Gnostics యేసు యొక్క నిజమైన శారీరత్వమును ఖండించెను, మరికొందరు ఆయన దైవత్వమును ఖండించిరి.